



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 87 | కర్నూలు | ఆదివారం 20 ఏప్రిల్ 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi






## వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి చుక్కలు!



(శ్రీచక్ర) వైసీపీ హయాంలో ఏక ఛత్రాధిపత్యం సాగించిన ఎంపీ మిథున్ రెడ్డికి ఇవాళ చుక్కలు కనిపించాయి. విజయవాడ సీపీ ఆఫీస్‌లో ఎదురైన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక మిథున్ రెడ్డి ఆపసోపాలు పడ్డట్టు తెలుస్తోంది. జగన్ ప్రభుత్వంలో జరిగిన మద్యం కుంభకోణంకి సంబంధించి చంద్రబాబు సర్కారు సిట్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దీంతో వరుసగా అప్పటి వైసీపీ ప్రభుత్వంలో మద్యం దందా నడిపిన వైసీపీ బడా నేతలందరికీ నోటీసులిచ్చి ప్రశ్నిస్తున్నారు సిట్ అధికారులు. ఇందులో భాగంగానే నిన్న వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి నుంచి కీలక సమాచారం రాబట్టారు అధికారులు. ఇక ఇవాళ వైఎస్ జగన్‌కు ముఖ్య సహచరుడు.. ఆపార్టీ ఎంపీ అయిన మిథున్ రెడ్డి వంతు వచ్చింది. విజయవాడ సీపీ ఆఫీసులో ఈ ఉదయం నుంచి మొదలైన విచారణ ఏకంగా ఏకబిగిన ఎనిమిది గంటల పాటు కొనసాగింది. దాదాపు 7 గంటలకు పైగా సిట్ అధికారులు ఎంపీ మిథున్ రెడ్డిపై ప్రశ్నల వర్షం కురిపించారు. మిథున్ రెడ్డి న్యాయవాది సమక్షంలోనే విచారణ సాగింది. మద్యం పాలసీ రూపకల్పన, మిథున్ రెడ్డి ప్రమేయం, డిస్టిలరీల నుంచి ఏపి బేవరేజెస్ కార్పొరేషన్ మద్యం కొనుగోళ్లు పై సుదీర్ఘంగా ప్రశ్నలు అడిగారు సిట్ అధికారులు. వైసీపీ ప్రభుత్వంలో మద్యం విధానాన్ని మొత్తం ప్లాన్ చేసిన రాజ్ కసిరెడ్డికి చెందిన ఆడాన్ డిస్టిలరీ, డికార్ట్ నుంచి ఏపి బెవరెజెస్ కార్పొరేషన్ ఎంత మేర మద్యం కొనుగోళ్లు జరిపిందనే అంశం మీదా సిట్ అధికారులు ప్రశ్నలు అడిగారు. డిస్టిలరీల నుంచి ఎంత ధరకు మద్యం సరఫరా చేశారన్న విషయం పైనా ప్రశ్నలు వచ్చాయి. రాజ్ కసిరెడ్డి, అతని అనుచరులు చాణక్య ,అవినాష్ రెడ్డి, కిరణ్, సైఫ్‌లతో మిథున్ రెడ్డికి ఉన్న సంబంధాలు, ఆర్థిక లావాదేవీలగురించి సిట్ అధికారులు మిథున్ రెడ్డిని ప్రశ్నించారు. అయితే, అధికారులు అడిగిన చాలా ప్రశ్నలకు మిథున్ రెడ్డి సమాధానాలు దాట వేసినట్టు సమాచారం.




హైదరాబాద్, ఏప్రిల్ 19:(శ్రీచక్ర) నగరంలోని నిమ్స్ ఆస్పత్రిలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఆస్పత్రిలోని ఎమర్జెన్సీ బ్లాక్‌లో 5వ అంతస్తులో మంటలు చెలరేగాయి. మంటలు భారీగా ఎగసిపడటంతో ఆస్పత్రి ఆవరణ అంతా దట్టమైన పొగ కమ్మేసింది. ప్రమాదం విషయం తెలుసుకున్న అగ్ని మాపక సిబ్బంది హుటాహుటిన ఆస్పత్రికి చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. షార్ట్ సర్క్యూట్ వల్లే అగ్ని ప్రమాదం సంభవించినట్లు అగ్నిమాపక సిబ్బంది ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఐదవ అంతస్తులో ఎలక్ట్రికల్ ప్యానల్స్ ఉన్నాయని ఆస్పత్రి సిబ్బంది చెబుతున్నారు. ఎలక్ట్రికల్ ప్యానెల్స్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగాయని చెబుతున్నారు. కాగా, 5వ అంతస్తులో ఉన్న పేషెంట్లను ఇతర వార్డులకు తరలిస్తున్నారు ఆస్పత్రి సిబ్బంది.

## సౌదీ అరేబియాలో మోదీ రెండ్రోజుల పర్యటన



న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సౌదీ అరేబియా పర్యటన ఖరారైంది. ఏప్రిల్ 22, 23 తేదీల్లో ఆయన సౌదీ ఆరేబియాలో అధికారిక పర్యటన జరుపనున్నారు. సౌదీ క్రౌన్ ప్రిన్స్, ప్రధాన మంత్రి మొహమ్మద్ బిన్ సల్మాన్ (ఓనీస్త్రజీఎఎవట ఎతిని రాజీశ్రీఎజీని) ఆహ్వానం మేరకు మోదీ ఈ పర్యటనకు వెళ్తున్నారు. సౌదీలో మోదీ పర్యటించనుండటం ఇది మూడోసారి. గతంలో 2016, 2019లో ఆదేశంలో పర్యటించారు. క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ 2023 సెప్టెంబర్‌లో ఢిల్లీలో పర్యటించి జి-20 సదస్సు, ఇండియా-సౌదీ అరేబియా స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ కౌన్సిల్‌కు కో-చైర్మన్‌గా వ్యవహరించారని, ఆ సందర్భంలో మోదీని తమ దేశంలో పర్యటించాల్సిందిగా కోరారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. భారత్, సౌదీ మధ్య చిరకాల మైత్రీసంబంధాలు ఉన్నాయి. బలమైన చారిత్రక వాణిజ్య సంబంధాలు, లోతైన సామాజిక-సాంస్కృతిక సంబంధాలు కలిగి ఉన్నాయి.




ప్రపంచంలోనే అత్యంత టెక్ బిలియనీర్లలో ఒకరైన ఎలాన్ మస్క్ , ఈ ఏడాది చివర్లో భారత పర్యటనకు రానున్నట్లు ప్రకటించారు. ఈ పర్యటన, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో జరిగిన ఫోన్ సంభాషణ తర్వాత తెలుపడం విశేషం. ఇది అమెరికా, భారత్ మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే విషయంలో కీలకం కానుంది. దురదృష్టవశాత్తు, టెస్లాలో పనిభారం కారణంగా భారతదేశ పర్యటన ఆలస్యం అయిందన్నారు. కానీ ఈ సంవత్సరం చివర్లో జరిగే పర్యటన కోసం తాను చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు సోషల్ మీడియా ప్లాట్ ఫాం ఎక్స్ వేదికగా వెల్లడించారు.

**అనేక సార్లు వాయిదా :** ఎలాన్ మస్క్ భారత పర్యటన ఇప్పటికే అనేక సార్లు వాయిదా పడింది. వాస్తవానికి ఎలాన్ మస్క్ ఏప్రిల్ 21-22 తేదీలలో భారతదేశానికి రావాల్సి ఉంది. కానీ ఎలాన్ మస్క్ ఏప్రిల్ 21, 22 తేదీల్లో భారతదేశంలో ఉంటారని ముందుగా వార్తలు వచ్చాయి. ఈ సమయంలో ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కూడా కలుస్తారని, దీంతో పాటు, టెస్లా అఖా, అతని బృందం ప్రభుత్వ అధికారులు, పరిశ్రమ ప్రతినిధులను కలుస్తారని వార్తలొచ్చాయి. కానీ ఇవి ఖరారు కాలేదు. దీనికి ముందు కూడా మస్క్ భారత్ పర్యటన పలు మార్లు వాయిదా పడింది.

**మోదీ, మస్క్ రెండుసార్లు భేటీ :** ఈ క్రమంలో ఎలాన్ మస్క్ వచ్చే పర్యటన భారతదేశానికి మొదటి సందర్శన అవుతుంది. ఈ సమయంలో మస్క్ భారతదేశంలో టెస్లా తయారీ కర్మాగారం గురించి కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది. మోదీ, మస్క్ ఇప్పటివరకు రెండుసార్లు కలిశారు. వీరిద్దరూ 2015లో కాలిఫోర్నియాలోని టెస్లా ఫ్యాక్టరీలో కలిశారు. ఆ తర్వాత జూన్ 2023లో న్యూయార్క్‌లో కలుసుకున్నారు. ఎలాన్ మస్క్ భారతదేశంలో 2 నుంచి 3 బిలియన్ డాలర్ల పెట్టుబడి గురించి ప్రణాళికలను ప్రకటించనున్నారు.

## ఎలక్ట్రానిక్ వ్యర్థ పదార్థాలను తొలగించండి: జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



నంద్యాల, ఏప్రిల్ 19-(శ్రీచక్ర) స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని ఎలక్ట్రానిక్ వ్యర్థ పదార్థాలను తొలగించేందుకు తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. కొత్తపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఎలక్ట్రానిక్ వ్యర్థ పదార్థాలను తొలగించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.







# సంపాదకీయం

## సెంట్రల్ వర్శిటీ అటవీ భూములేనా....

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద వివాదాస్పదంగా మారిన 400 ఎకరాల 'కంచ గచ్చిబౌలి' భూములపై సుప్రీం కోర్టు నియమించిన కేంద్ర సాధికార కమిటీ (సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ–సీఈసీ) నివేదిక కీలకంగా మారింది. పర్యావరణపరంగా అడవికి ఉండాల్సిన లక్షణాలన్నీ ఆ భూమికి ఉన్నాయని సీఈసీ తన నివేదికలో స్పష్టం చేసింది. ఇన్నాళ్లూ ప్రభుత్వ రికార్డుల ప్రకారం, కంచ గచ్చిబౌలి భూములు 'కంచ అస్తాబల్ పోరంబోకు సర్కారీ' భూములుగా నమోదై ఉన్నాయి. సీఈసీ ఇచ్చిన నివేదికతో ఈ వ్యవహారం మరో మలుపు తిరిగే అవకాశం కనిపిస్తోంది.'కంచ గచ్చిబౌలి' భూముల వివాదంపై ఇప్పటికే సుప్రీం కోర్టులో విచారణ జరుగుతోంది. ఏప్రిల్ 16న విచారణ సందర్భంగా చెట్లను కొట్టివేసిన వంద ఎకరాల్లో పర్యావరణాన్ని ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. తదుపరి విచారణ మే 15కు వాయిదా వేసింది. అప్పటివరకు వివాదాస్పద '400 ఎకరాల కంచ గచ్చిబౌలి' భూముల్లో ఎలాంటి కార్యకలాపాలూ జరగకుండా స్టే విధించింది. సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ నివేదికపై కౌంటర్ దాఖలు చేసేందుకు సుప్రీంకోర్టు ప్రభుత్వానికి నాలుగు వారాల గడువు ఇచ్చింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఆనుకుని ఉన్న 'కంచ గచ్చిబౌలి' భూములపై వివాదం రేగిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టులో కేసు నమోదు కావడంతో ఏప్రిల్ 3న విచారణ మొదలైంది. చెట్ల నరికివేతను ఆపాలంటూ స్టే ఇచ్చింది. అనంతరం కేంద్ర సాధికార కమిటీని నియమించింది. ఏప్రిల్ 10న సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ సభ్యులు వివాదాస్పద 400 ఎకరాలను పరిశీలించి, సుప్రీంకోర్టుకు నివేదికను సమర్పించారు. అయితే భూమికి సంబంధించిన హక్కులను తెలంగాణ ప్రభుత్వం 2024 జులైలోనే టీజీఐఐసీకి బదలాయించింది. దీంతో టీజీఐఐసీ ఈ ఏడాది మార్చి 30న ఆ ప్రదేశంలో చెట్లను నరికివేసి భూమిని చదునుచేసే పనులు మొదలుపెట్టింది."టీజీఐఐసీ వివరాల మేరకు 122 ఎకరాల్లో చెట్లను పూర్తిగా వేర్లతో సహా కొట్టేశారు" అని నివేదికలో సీఈసీ స్పష్టం చేసింది. వాల్టా చట్టం 2004 ప్రకారం కొన్ని మినహాయింపులున్న చెట్లను కొట్టివేయాలంటే సెల్ఫ్ డిక్లరేషన్‌తో కొట్టివేయొచ్చు. ఇందుకు ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్‌కు ఫారం 13ఏ ఇచ్చి, నిర్దేశిత ఫీజు చెల్లిస్తే సరిపోతుందని అటవీ శాఖాధికారులు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువచ్చారు."మార్చి 17నే టీజీఐఐసీ దరఖాస్తు చేసుకుంది. మార్చి 29న అవసరమైన పరిహారం కూడా చెల్లించింది" అని చెప్పారు. 125 మినహాయింపు లేని చెట్లను కూడా కూల్చివేసినట్లుగా ఏప్రిల్ 3న చిలుకూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పరిశీలనలో గుర్తించారని సీఈసీ తన నివేదికలో పేర్కొంది. 1524 చెట్లను కూల్చివేయగా.. అందులో 1399 చెట్లకు వాల్టా చట్టం నుంచి మినహాయింపులున్నాయి" అని చెప్పింది. సీఈసీ మొత్తం 69 పేజీల నివేదికను సుప్రీంకోర్టుకు ఇచ్చింది. ఇందులో కంచ గచ్చిబౌలి భూములకు 'అడవి' అని చెప్పడానికి కావాల్సిన గుణం ఉందని స్పష్టం చేసింది."ప్రాథమిక పరిశీలన ప్రకారం, ఆ ప్రాంత సహజ లక్షణం, పర్యావరణ పరంగా అడవిని తలపిస్తోంది" అని నివేదికలో పలుమార్లు ప్రస్తావించింది."ఈ ఏడాది మార్చి 4న అటవీ లక్షణాలు కలిగిన భూములు గుర్తించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధంగా చదును చేసే పనులు చేపట్టారు. వన చట్టం 2023ను పట్టించుకోకుండానే టీజీఐఐసీ చదును చేసే పనులు మొదలుపెట్టింది" అని సీఈసీ తన నివేదికలో పేర్కొంది. అలాగే టీజీఐఐసీ కూడా డీపీఆర్ సిద్ధం చేయకుండా నేరుగా అడవి వంటి లక్షణాలు కలిగిన ఆ భూమిని చదును చేయడానికి ముందుకెళ్లిందని సీఈసీ అభిప్రాయపడింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 1975లో దాదాపు 2324 ఎకరాలను కేటాయించింది . విశాలమైన ప్రాంతం కావడంతో ఇదంతా పచ్చదనం, చెట్లతో నిండి ఉంటుంది. జింకలు, నెమళ్లు కనిపిస్తుంటాయి. సీఈసీ తన నివేదికలో ఇదే అభిప్రాయం వ్యక్తం చేసింది." ఈ ప్రాంతం పర్యావరణం, పచ్చదనం పరంగా ఉన్నతంగా ఉంది. రాళ్ల అమరికలు, కుంటలు, జీవవైవిధ్యం కారణంగా అక్కడ ఏదైనా పనులు చేయాలంటే కచ్చితంగా గట్టి పరిశీలన జరగాలి. అటవీ చట్టాల ప్రకారం అక్కడ ఎలాంటి చర్యలు తీసుకోవడమైనా సరే, నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుంది. టీజీఐఐసీ తమకు యాజమాన్య హక్కులు ఉన్నట్లుగా చెబుతున్నప్పటికీ, అన్ని అనుమతులూ తీసుకోలేదు. భూమిని మార్టిగేజ్ చేయడం కూడా ఆర్థికంగా తీవ్రమైన ఉల్లంఘనగా భావించాలి'' అని చెప్పింది. ఈ భూమిని బేకాన్ ట్రస్టీషిప్ లిమిటెడ్ పేరుతో మార్టిగేజ్ చేసి నాన్–కన్వర్టబుల్ బాండ్లు జారీ చేసినట్లుగా తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏప్రిల్ 10న సీఈసీకి ఇచ్చిన నివేదిక ద్వారా కోలేదు. మేం జీవ వైవిధ్యం గురించి మాట్లాడుతున్నాం" తీసుకోవాలి. టీజీఐఐసీకి ఇచ్చిన అనుమతిని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి రద్దు చేయాలి. వివాదాస్పద 400 ఎకరాలు సహా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రాంతాన్ని పర్యావరణ సెన్సిటివ్ జోన్‌గా ప్రకటించి వైల్డ్ లైఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా వంటి సంస్థలతో సమగ్ర అధ్యయనం చేయించే వరకు అక్కడ ఎలాంటి అభివృద్ధి కార్యకలాపాలు జరగకుండా నిరోధించాలి

# అధునాతనమైన వసతులతో కర్నూలు స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ అందుబాటులోకి తెచ్చాం

**రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేలా పటిష్ఠపరుస్తున్నాం**

**రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్**











కర్నూలు, ఏప్రిల్ 19 (శ్రీచక్ర): అధునాతనమైన వసతులతో కర్నూలు స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ అందుబాటులోకి తెచ్చాం అని రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ లో ఏర్పాటు చేసిన లీనియర్ ఆక్సిలరేటర్, సి.టి.సిములేటర్ యంత్రాలు, ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్, మెడికల్ అంకాలజీ వార్డు లను రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ కలిసి ప్రారంభించారు..ఈ సందర్భంగా కాన్సర్ ఇన్స్టిట్యూట్ లోని అన్ని వార్డులను పరిశీలించి, దాదాపు రెండు గంటల సమయం పైగా రోగులతో ముచ్చటిస్తూ గడిపారు.. కేన్సర్ నివారణ విభాగము , అత్యవసర విభాగం, మెడికల్ ఆంకాలజీ వార్డ్ లను పరిశీలిస్తూ అక్కడే ఉన్న రోగులు తిప్పమ్మ, రాజేశ్వరి, సుప్రియ, చిన్నప్ప, రాజు లతో మాట్లాడుతూ వైద్యం ఏ విధంగా అందుతోంది, డాక్టర్లు బాగానే చూసుకుంటున్నారా, మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని రోగులను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం సూపర్ స్పెషాలిటీ లోని కార్డియో థోరాసిక్ వ్యాస్కులర్ సర్జరీ వార్డు ను పరిశీలిస్తూ బై పాస్ సర్జరీ చేయించుకున్న వారితో మాట్లాడుతూ వారి ఫీడ్ బ్యాక్ ను మంత్రి తీసుకున్నారు..రోగులు స్పందిస్తూ, డాక్టర్లు వైద్య సేవలు చాలా బాగా అందిస్తున్నారని, సమస్యలు లేవని చెప్పడంతో మంత్రి సంతోషించారు. అనంతరం విలేకరులతో మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏ ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో లేని విధంగా కేన్సర్ ఇన్స్టిట్యూట్ లో 28 కోట్ల రూపాయల విలువ గల అత్యాధునిక లీనియర్ ఆక్సిలరేటర్ ను, దాదాపుగా 2 కోట్ల 50 లక్షల రూపాయలు విలువ చేసే అనేక రోగ నిర్ధారణ పరికరాలను కూడా ప్రారంభించామన్నారు..తద్వారా రాష్ట్రంలో అధునాతమైన క్యాన్సర్ చికిత్స కర్నూలు లో అందబోతుందన్నారు. ఇప్పటికే కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల వైద్య రంగంలో విశిష్టమైన సేవలు అందిస్తోందన్నారు... సర్జికల్ ఆంకాలజీ, జనరల్ ఆంకాలజీ లలో ఊహకు అందని సర్జరీలను వైద్యులు చేశారన్నారు. 14 సంవత్సరాల అమ్మాయికి అత్యాధునిక బ్రెయిన్ సర్జరీ చేశారన్నారు.. ఈ విధంగా అత్యాధునిక పద్ధతిలో వైద్యులు అనేక సర్జరీలు చేశారన్నారు..వార్డులను పరిశీలించి రోగులను పరామర్శిస్తున్న సమయంలో వారు వైద్యులు అందిస్తున్న సేవలుపట్ల చాలా సంతృప్తి వ్యక్తం చేశారని మంత్రి పేర్కొన్నారు. వైద్యులు రోగులకు అందిస్తున్న సేవలు చాలా బాగున్నాయని మంత్రి వైద్యులను వైద్య సిబ్బందిని అభినందించారు.. ఇదే విధంగా రోగులకు అందించే వైద్య సేవలను కొనసాగించాలని మంత్రి సూచించారు.. రాష్ట్రంలోనే గర్వించదగ్గ వైద్య సంస్థగా, వైద్య కళాశాలగా కర్నూలు ఆస్పత్రిని తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. సంవత్సరం కిందట సమీక్ష నిర్వహించినప్పుడు వైద్య రంగంలో అనేక కొరతలు కనిపించాయన్నారు. ప్రధానంగా డాక్టర్ల కొరత ఉండేదని, 40 శాతం డాక్టర్ల కొరత ఉంటే ఇటీవలే రీడిప్లాయిమెంట్ చేయడం జరిగిందన్నారు.. అందులో భాగంగా ఆదోని, ఇతరత్రా ప్రాంతాల నుండి డాక్టర్లను, బోధన సిబ్బందిని కర్నూలుకి తీసుకొని వస్తే కేవలం 6 నుండి 7 శాతం మాత్రమే టీచింగ్ స్టాఫ్ కొరత ఉందన్నారు.. అసిస్టెంట్ ప్రొఫెసర్ లు, కింది స్థాయిలో ఇంకా కొరత ఉందని వాటిని రిక్రూట్మెంట్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.. గత ప్రభుత్వం రిక్రూట్మెంట్ జీరో వేకెన్సీ పాలసీ అని చెప్పారు కానీ సిబ్బంది నియామకంలో చాలా కొరత ఉందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేలా పటిష్టపరిచే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఈ అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. 2018 సంవత్సరంలో కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉన్న సమయంలో కేంద్రం నుండి 60 శాతంతో రాష్ట్రం నుండి 40 శాతంతో 120 కోట్ల రూపాయలతో స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ మంజూరు అయిందన్నారు... ఐతే కేంద్రం నుండి నిధులు విడుదల అయినప్పటికీ పనులు మొదలు పెట్టకుండా గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలు కాలయాపన చేశారన్నారు.. రాయలసీమలో చాలామంది పేద ప్రజలు ఉన్నారని, క్యాన్సర్ కేసులు ఏటా పెరుగుతూ పోతున్నాయన్నారు.. 2022 సంవత్సరంలో 73 వేల కొత్త క్యాన్సర్ కేసులు వస్తే అందులో 41 వేల మంది ప్రాణాలు కోల్పోయారన్నారు..అయినా కూడా గత ప్రభుత్వం కేన్సర్ ఇన్స్టిట్యూట్ పై శ్రద్ధ పెట్టలేదన్నారు. అధునాతమైన వైద్య సేవలు అందించడానికి డాక్టర్లు సిద్ధంగా ఉన్నారని, వారికిన్ఫ్రా స్ట్రక్చర్, ఎక్విప్మెంట్, సర్జికల్ ఫెసిలిటీ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు..కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ పై ప్రత్యేక శ్రద్ధ వహించి సమీక్షలు నిర్వహించుకుని 3 నెలల పాటు ఏమి కొరతలు ఉన్నాయని విషయాలను గుర్తించేందుకుగాను ఒక ఏడిఎమ్ఈ ని నియమించడం జరిగిందన్నారు.. 45 కోట్ల రూపాయలు విలువైన అధునాతమైన పరికరాలకు 3 నెలల్లో సమకూర్చామన్నారు.. అదే విధంగా మౌలిక సదుపాయాలను కూడా కల్పించామన్నారు. కొంతమంది ప్రత్యేక బోధన సిబ్బంది రావాల్సి ఉందని, వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.. మార్చి 30 వ తేది నాటికి క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ మౌలిక సదుపాయాలు పూర్తి చేసుకుని, టెక్నీషియన్లు డాక్టర్లు స్పెషలిస్టులు సూపర్ స్పెషలిస్టులు కూడా అందుబాటులోకి రావాలని లక్ష్యాన్ని పెట్టడం జరిగిందని, కానీ మార్చి 4 వ తేదీకే నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిచేసి ట్రైల్ బేస్ మీద అనేక రకాలైన సర్జరీలు చేసి ఉచితంగా వైద్య సేవలు అందించారన్నారు.. ఈ విధంగా సేవాభావం అంకితభావం ఉన్న డాక్టర్లు ఉన్నప్పుడు వారిని మోటివేట్ చేసి వారికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ విషయాలను గత ప్రభుత్వం మరిచినప్పటికీ మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్య రంగంపై రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సమీక్షలు నిర్వహించి వైద్యులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు.. కేంద్ర ప్రభుత్వం నుండి వైద్య రంగానికి సంబంధించి సహాయ సహకారాలు అందుతున్నాయన్నారు.. ప్రత్యేకించి వైద్య రంగానికి 15 వ కమిషన్ కింద నిధులు వస్తున్నాయన్నారు.. ఆయుష్మాన్ భారత్ హెల్త్ మిషన్ఇన్ఫ్రాస్ట్రక్చర్ కింద కూడా పెద్ద ఎత్తున నిధులు లభిస్తున్నాయన్నారు. కింది స్థాయి పీహెచ్సీ నుండి కూడా వైద్య సేవలు పటిష్టంగా అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ లో కేవలం ఆంధ్రప్రదేశ్ కి సంబంధించిన రోగులే కాకుండా కర్ణాటక, తెలంగాణ నుండి వచ్చి ట్రీట్మెంట్ తీసుకుంటున్నారని మంత్రి పేర్కొన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులలో 20 నుండి 25 లక్షల వరకు అందించే వైద్యాన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా అందిస్తున్నారని విషయాన్ని అదేవిధంగా రోగులను వైద్యులు కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్నారని విషయాన్ని ప్రజలలోకి తీసుకొని వెళ్లాల్సిన బాధ్యత మీడియాపై ఉందని మంత్రి సూచించారు. కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, ఏపీఎంఎస్ఐడి సి చైర్మన్ శ్రీనివాసరావు , జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య,అకడమిక్ డి ఎం ఈ డా.రఘునందన్, జి జి హెచ్ సూపరింటెండెంట్ డా .వెంకటేశ్వర్లు,మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టి నరసమ్మ, కేన్సర్ ఇన్స్టిట్యూట్ వైద్యులు, వివిధ కార్పొరేషన్ ల చైర్మన్లు, డైరెక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని ఉత్తమ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతాం

**ఆస్పత్రిలో వైద్యుల సేవలు అభినందనీయం**

**రాష్ట్ర వైద్య విద్య,ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్**

**కనపడుతున్న దేవుళ్ళు డాక్టర్లు×పరిశ్రమలు,వాణిజ్య ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి. జి .భరత్**





కర్నూలు, ఏప్రిల్ 19 (శ్రీచక్ర): కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని ఉత్తమ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతాం అని, ఆస్పత్రిలో వైద్యులు అందిస్తున్న సేవలు అభినందనీయం అని రాష్ట్ర వైద్య విద్య,ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి క్యాన్సర్ విభాగంలో వివిధ వైద్య పరికరాలను ప్రారంభించిన అనంతరం మెడికల్ కాలేజీ సమావేశ మందిరం లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ డాక్టర్లను, ఆసుపత్రి సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో సేవలు చాలా బాగున్నాయని , వార్డుల పర్యటన సందర్భంగా రోగులు ఆ విషయం తెలియచేశారని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లకు,ఆసుపత్రి సిబ్బందికి, త్వరగా పనులు పూర్తిచేసిన ఏపీఎస్ ఎంఐడిసి కి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే జిల్లా మంత్రి టీజీ భరత్ తో అనేకసార్లు సమావేశం నిర్వహించుకున్నామని, వీలైనంత త్వరగా కర్నూలు సర్వజన ఆసుపత్రిలో క్యాన్సర్ సంబంధిత వ్యాధులకు వైద్యం వెంటనే అందే చర్యలు తీసుకోవాలని నిర్ణయించుకున్నామని, అందుకు తగ్గట్టుగా 9 నెలల్లో అనగా మార్చి నెలలోనే వైద్య సేవలు ప్రారంభించామని తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నా తల్లి మరియు సోదరి క్యాన్సర్ వ్యాధితో మరణించారని ఆ సమయంలో సరియైన వైద్య సేవలు లేక మేము చాలా ఇబ్బంది పడ్డామని తెలిపారు. ఇప్పుడు 20 లక్షల రూపాయల విలువైన వైద్య సేవలు ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సహకారంతో ఉచితంగా అందజేయగలుగుతున్నామని , ఈ విధంగా సేవ చేసే అవకాశం కల్పించిన ప్రధానమంత్రి కి మరియు ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని తెలిపారు. పొరగున ఉన్న తెలంగాణ మరియు కర్ణాటక రాష్ట్రాల నుండి క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు కర్నూలుకు వచ్చి వైద్యం పొందుతున్నారని, ఈ సేవలు ఉచితంగా జరుగుతున్న విషయాన్ని మీడియా ప్రజలకు విశేషంగా తెలియజేయాలని కోరారు. ఆదోని మెడికల్ కాలేజ్ ని ప్రభుత్వ ప్రైవేటు పార్ట్నర్షిప్ ద్వారా పూర్తి చేస్తామని తెలిపారు. ఇందులో ప్రజలకు ఉచితంగానే సేవలు అందించడం జరుగుతుందని తెలియజేశారు. కర్నూలు ఆసుపత్రికి ఇంకా సమకూర్చవలసిన బ్లాకులు మరియు వైద్యపరికాలు వీలైనంత త్వరగా అందజేసే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కర్నూలు మెడికల్ కాలేజీ లో చదివి బాగా అభివృద్ధి చెందిన డాక్టర్లు ఈ మెడికల్ కాలేజీ మరియు ఆసుపత్రికి తమ వంతు సహాయ సహకారాలు విశేషంగా అందించి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక్కడ ఉన్న వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు మరియు సిబ్బంది అందరూ కలిసి ఆసుపత్రిలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని కొనసాగించి ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి. జి .భరత్ మాట్లాడుతూ ఈ ఆస్పత్రిలోని సేవలు చాలా బాగున్నాయి అని పేషెంట్లు తెలియజేస్తున్నారని, అందుకే వారు డాక్టర్లను కనపడే దేవతలుగా ఆరాధిస్తున్నారని తెలిపారు. మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ మరియు సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ వెంకటేశ్వర్లు అభివృద్ధి పనులపై పలు సూచనలు ఇస్తున్నారు అని మేము వాటిని అమలు చేసే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రెండుగా విడిపోయినప్పుడు కర్నూలు కు క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటు చేయటానికి ఒప్పుకోవడం జరిగిందని తెలిపారు. కర్నూలు జిల్లా కరువు ప్రాంతానికి చెందినది కావున ఈ ఆసుపత్రికి అన్ని సదుపాయాలు కల్పించి ఈ ప్రాంత ప్రజలకు ఉచితంగా మంచి వైద్య సేవలు అందించాలని మంత్రులను కోరారు. ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి మాట్లాడుతూ ఈరోజు చాలా మంచి రోజు ఆరు సంవత్సరాల నుండి వెనుకబడిన వైద్య సేవలు ఈరోజు అందుబాటులోకి వచ్చినవని, అందుకు నాకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. క్యాన్సర్ ఆసుపత్రి కి వచ్చిన సొమ్మును గత ప్రభుత్వం ఇతర పనులకు వాడుకొని పనులు పూర్తి చేయలేదని, ఇప్పుడు ఆ పనులను పూర్తి చేసి ప్రజలకు సేవలు చేస్తున్న ముఖ్యమంత్రికి నారా చంద్రబాబు నాయుడు, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, మంత్రి టి జి భరత్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఇంత మంచి ఆసుపత్రి ద్వారా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ప్రజలకు ఉచితంగా అందడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అందుబాటులోకి తీసుకు వచ్చామని తెలిపారు. కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ మాట్లాడుతూ కాలేజీకి ఇంకా సౌకర్యాలు , బిల్డింగులు అవసరం ఉన్నాయని మంత్రులకు తెలియజేశారు. సమావేశానికి కర్నూలు జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, అకాడమిక్ డి ఎమ్ ఈ డాక్టర్ రఘునందన్, హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సి ఎస్ ఆర్ ఎం ఓ డాక్టర్ వెంకటేశ్వరరావు, డిఎమ్ఈ హెచ్ ఓ శాంతి కల, డి సి హెచ్ శ్రీనివాసులు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ, కంటి ఆసుపత్రి సూపర్ ఇండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, నామినేటెడ్ కమిటీ మెంబర్ లు వైశాలి పద్మజ , రంగనాథ్ రెడ్డి , ప్రవీణ్ , సాయి ప్రదీప్ , బోయ రామాంజనేయులు , సంబంధిత డాక్టర్లు ,అధికారులు పాల్గొన్నారు

శ్రీచక్ర
ఆదివారం 20 ఏప్రిల్ 2025

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి





కర్నూలు, ఏప్రిల్ 19(శ్రీచక్ర): గద్వాల జిల్లా ఇటిక్యాల మండలంలోని ప్రియదర్శిని హ్పటల్ ముందు శనివారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. ధర్మరెడ్డి కుటుంబ సభ్యులంత కలిసి నంద్యాలకు కారులో వస్తుండగా కారు అదుపుతప్పి బోల్తా పడింది. కారులో మొత్తం ఆరుగురు ఉండగా అందులో పుల్లారెడ్డి, లక్ష్మిసుబ్బమ్మ భార్యాభర్తలు మృతి చెందారు.. విషయం తెలుసుకున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కర్నూలు లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మార్చూరిలో ఉన్న మృత దేహాలను చూసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం

### పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రం చేసిన పోలీసు అధికారులు, సిబ్బంది





కర్నూలు, ఏప్రిల్ 19(శ్రీచక్ర): జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో స్వచ్ఛ్ ఆంధ్ర- స్వచ్ఛ్ దివస్ కార్యక్రమం చేపట్టిన పోలీసులు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ్ ఆంధ్ర-స్వచ్ఛ్ దివస్" కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని సర్కిల్ పోలీస్ స్టేషనులు , పోలీస్ స్టేషన్లలో స్వచ్ఛ్ ఆంధ్ర- స్వచ్ఛ్ దివస్" కార్యక్రమాన్ని జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పోలీసు స్టేషన్ లోపల, ఆవరణలలోనూ పరిసరాలను పరిశుభ్రం చేశారు. పిచ్చి మొక్కలను తొలగించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులకు, సిబ్బంది కి సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




కర్నూల్ లీగల్,ఏప్రిల్19(శ్రీచక్ర): ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలిజిల్లాన్యాయసేవఅధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బిలీలా వెంకట శేషాద్రి అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కోర్టులోని న్యాయ సేవాసదన్ లో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మరియు వారి ఉద్యోగులు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్రాంగణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. న్యాయ సేవాధికార సంస్థ ప్రాంగణం లోని చెత్తనంతా క్లీన్ చేసి పరిసరాలను పరిశుభ్రం చేశారు.



# ఈ-వ్యర్థాల పునరుత్పత్తితోనే మానవ మునగడ

**స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో మంత్రి టి.జి. భరత్**
**ప్రతి ఉమ్మడి జిల్లాలో ఈ-వేస్టేజ్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు**
**ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా 2047 విజన్ ప్రణాళికలు**
**ఈ-చెక్‌కి ప్రజల భాగస్వామ్యం కీలకం**










కర్నూలు, ఏప్రిల్ 19 (శ్రీచక్ర): ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో ఎలక్ట్రిక్ వస్తువుల ఆవశ్యకత కీలకంగా మారిందని, అయితే అవి మానవ మనుగడకు, పర్యావరణానికి అంతే హాని చేకూర్చిస్తాయని, వాటిని పునరుత్పత్తి ద్వారా పునర్వినియోగం చేసుకుంటేనే మానవ మునగడ సాధ్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టి.జి. భరత్ అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ-చెక్ (ఎలక్ట్రిక్ వ్యర్థాలు పునర్వినియోగం) అంశంపై కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధ్వర్యంలో స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక కౌన్సిల్ హాలులో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలకు మంత్రి టి.జి. భరత్, జాయింట్ కలెక్టర్ బి.నవ్య హాజరయ్యారు. ముందుగా ఆవరణలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ వ్యర్థాల స్టాల్స్‌ను పరిశీలించి, అనంతరం కౌన్సిల్ హాల్లో పారిశుద్ధ్య తనిఖీదారులు, శానిటేషన్ సెక్రటరీలతో సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో ప్రసంగాల అనంతరం ఈ-వేస్టేజ్ పోస్టర్లను ఆవిష్కరించి, హాజరైన సిబ్బందిచే కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఈ-వేస్ట్ సేకరణ మొబైల్ వాహనాన్ని ప్రారంభించి, ఈ-చెక్ గ్రీన్ వాక్ ర్యాలీ నిర్వహించారు. అలాగే ఆశోక్ నగర్ కే.సి. కెనాల్ వద్ద పాకేట్ పార్క్ వద్ద మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇటివల అమరావతిలో ఓ కంపెనీ ప్రతినిధులతో రాష్ట్రంలో ప్రతి ఉమ్మడి జిల్లాలో ఈ-వేస్టేజ్ ప్లాంట్స ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు, వాటి ద్వారా ఆదాయం సైతం సమకూరేలా ముఖ్యమంత్రి చంద్రబాబు యోచిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇవి వచ్చేంత వరకు రెడ్యూస్ రియూజ్ రిసైక్లింగ్ సెంటర్లకు, ప్రజలు ఈ వ్యర్థాలను అందించాలని కోరారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, లక్ష్యాలు ప్రతిబింబించేలా విజన్-2047 ప్రణాళికలను ప్రభుత్వం రూపొందించి, పకడ్బందీగా అమలు చేస్తోందన్నారు. ఎలక్ట్రిక్ వ్యర్థాలు మానవాళికి, పర్యావరణానికి ముప్పు కలగనీయకుండా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని, కార్పొరేటర్లు, అధికారులు, నాయకులు ప్రజల్లో చైతన్యం కలిగించాలని కోరారు. కాలువల్లో, నదుల్లో వ్యర్థాలను వేయడం ద్వారా తిరిగి మానవాళిపైనే ప్రభావం చూపుతాయని, అటువంటి పొరపాట్లు చేయకుండా ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. గత ప్రభుత్వం వేసిన చెత్త మీద పన్నును కూటమి ప్రభుత్వం తొలగించడం జరిగిందని, నగరంలో పారిశుద్ధ్యంపై టార్గెట్లు పెట్టుకుని పని చేస్తున్నామని వెల్లడించారు. నగరంలో వేసవి ఎండ తీవ్రత నుండి విముక్తి పొందేందుకు పచ్చదనం పెంపు, క్రీడా రంగ అభివృద్ధి, తదితర అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు రాబట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, గత ప్రభుత్వం చేసిన జరిగిన తప్పిదాలను సరిచేసుకుంటూ వీటన్నింటినీ నెరవేర్చేందుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ప్రతి నెల మూడో శనివారం ఒక కొత్త నినాదం అమలులోకి తీసుకొని వస్తుందని, దాన్ని సమాజంలో అమలు పరచవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడానికి, ఈ కొత్త జనరేషన్లో మనకు ఎదురైతున్న సమస్యలు ఈ వేస్ట్, కెమికల్స్, ప్లాస్టిక్ , ఇవన్నీ ఎక్కువగా జనరేట్ అవుతున్నాయని, అయితే వీటన్నిటిని ఛాలెంజ్‌గా తీసుకుందన్నారు. వీటిని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను ప్రభుత్వం అన్వేషించి, ప్రతి నెల ఒక నినాదంతో పర్యావరణాన్ని పరిశుభ్ర కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. మార్చి నెలలో సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను ఎలా నివారించుకోవాలి అనే దాని పైన ఏప్రిల్ మాసంలో ఈ వెస్ట్ పైన వాటిని ఏ విధంగా నివారించుకోవాలి అనేది ఈ నెల నినాదం భూమిలో కరిగిపోయేటువంటి వస్తువులు పర్యావరణానికి ఇబ్బంది కలిగించవు, భూమిలో కరిగిపోనటువంటి వస్తువులు ఇబ్బందులు కలిగిస్తాయి కావున వీటిని వాడకము కూడా వీలైనంతవరకు తగ్గించుకోవాలి అని అన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు మానవాళికి నిత్యం వినియోగ పడుతున్నాయి, వాటిని డిస్పోస్ చేయడంపై కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది అని అన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు సెల్ఫోన్, కంప్యూటర్స్ ఇవన్నీ మానవుని జీవితంలో ఒక భాగం అయినాయి, వీటి లైఫ్ టైమ్ తర్వాత పర్యావరణానికి హాని కలగకుండా వాటి డిస్పోస్ చేసుకోవాలన్నారు. ఇలాంటి వాటికోసం ప్రభుత్వం మున్సిపల్ కార్పొరేషన్ లలో గ్రామ పంచాయతీలలో ఆర్ఆర్ఆర్ రెడ్యూస్, రియూజ్డ్ , రీసైకిల్ సెంటర్స్ ఏర్పాటు కోవాలని చెప్పిందని జాయింట్ కలెక్టర్ అన్నారు. ఈ వేస్ట్ కలెక్ట్ సెంటర్లు ఉంటాయి. వాటి యందు కరెంటు బల్బులు, పనికిరానిమొబైల్స్, నిరుపయోగమైనటువంటి కంప్యూటర్స్ వాటన్నిటిని ఆ సెంటర్లలో అందజేయాలన్నారు. ఇలాంటి వాటి పైన ఎస్ హెచ్ జి గ్రూపులకు అవగాహన కొరకు శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆర్ ఆర్ ఆర్ సెంటర్ లకు వచ్చిన వేస్టేజ్ అంత కొన్ని సంస్థ లకు అప్పుజెప్పడం జరుగుతుందన్నారు. వారు వాటిని హాని కలగకుండా డిస్పోస్ చేస్తారని అన్నారు. ప్రస్తుతం కార్యాలయాల్లో, గృహాల్లో కూడా ఈ వేస్ట్ జనరేట్ అవుతోంది వాటన్నిటిని కూడా ఈ వేస్ట్ కేంద్రాలకు పంపించాలని వీటి కొరకు ఈ వేస్ట్ సేకరణ మొబైల్ వాహనాలు కూడా ఇంటింటికి తిరుగుతాయని అందరూ సహకరించి ఈ వేస్ట్ ను ఈ వాహనానికి అందించాలని జాయింట్ కలెక్టర్ గారు అన్నారు. ఇవే కాకుండా సాలిడ్ వేస్ట్ సెంటర్లు ఇప్పుడు బాగా రన్ అవుతున్నాయని, ముఖ్యంగా ఇంటిలోని తడి చెత్త పొడి చెత్తను కచ్చితంగా వేరుచేసి వచ్చిన పారిశుధ్య కార్మికులకు అందించినట్లయితే సాలిడ్ వేస్ట్ ప్రాసెస్ చేస్తారని దాని ద్వారా కంపోస్ట్ ఎరువులను తయారు చేసుకొని వాటిని మరలా ఉపయోగించుకోవచ్చు అని జాయింట్ కలెక్టర్ అన్నారు. ఇవన్నీ విజయవంతంగా జరగాలంటే ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛంద - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై ముందుకు సాగాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర సాధనకు అనేక కార్యమాలకు శ్రీకారం చుట్టిందని, అందులో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ఒకటన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు గతంలో పని చేసినప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమానికి నాంది పలికారని, తాజాగా ఇప్పుడు స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం శ్రీకారం చుట్టారన్నారు. స్వర్ణాంధ్రకు సాధనకు మొదట రాష్ట్రం స్వచ్ఛతతో ఉండాలనే ఉద్దేశ్యంతో, ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ హితం కోసం ప్రజలందరూ పాటు పడాలని కోరారు. ప్రతి నెల మూడో శనివారం, ఒక అంశంతో ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు శ్రీకారం చుట్టిందన్నారు. వ్యర్థాలను నగరపాలక సంస్థకు అందిస్తేనే, మానవాళి మునుగడ, పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ ఈఈ పి.వి. కిశోర్ రెడ్డి, ఎంఈలు సత్యనారాయణ, శేషసాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, కార్పొరేటర్ కురుబ పరమేష్, తదితరులు పాల్గొన్నారు

# హిందువుల పై అరాచకాలు చేస్తున్న పశ్చిమ బెంగాల్ లో రాష్ట్రపతి పాలన విధించాలి

## కర్నూలు కలెక్టరేట్ ఎదుట ధర్నా






కర్నూలు, ఏప్రిల్ 19(శ్రీచక్ర): విశ్వ హిందూ పరిషత్, కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఇటీవల పార్లమెంటులో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టంను వ్యతిరేకిస్తూ పశ్చిమ బెంగాల్ లో హిందువులపై జరిగిన మారణ కాండను వ్యతిరేకిస్తూ శనివారం కర్నూలు కలెక్టర్ కార్యాలయం మహాత్మా గాంధీ విగ్రహం ముందు జరిగిన "నిసనధర్నా" జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్రపతి కి వినతి పత్రం అందించారు. ఈ నిరసన ధర్నాలో కర్నూలు జిల్లా అధ్యక్షులు టి.సీ.మద్దిలేటి మాట్లాడుతూ వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకించడం పేరుతో బెంగాల్ మొత్తం హింసాకాండలో కాలిపోతున్న తీరు, హిందువులను హింసిస్తున్న తీరు, జాతి వ్యతిరేక, హిందూ వ్యతిరేక శక్తులకు తమ కుట్రలను ఎటువంటి అడ్డంకులు లేకుండా అమలు చేయడానికి స్వేచ్ఛ ఇస్తున్న తీరు చూస్తే బెంగాల్‌లో పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉందని స్పష్టమవుతోంది. ముర్షిదాబాద్‌లో ప్రారంభమైన ఈ భయంకరమైన హింస ఇప్పుడు బెంగాల్ అంతటా వ్యాపించింది. ప్రభుత్వ యంత్రాంగం అల్లర్ల ముందు నిష్క్రియంగా మారడమే కాకుండా, చాలా చోట్ల వారికి సహాయకుడిగా లేదా ప్రేరేపకుడిగా మారింది. పరిస్థితి అదుపు తప్పకముందే, కేంద్ర ప్రభుత్వం పరిపాలనను తన చేతుల్లోకి తీసుకోవాలి మరియు దేశ వ్యతిరేక మరియు హిందూ వ్యతిరేక శక్తులు వారి దుష్కార్యాలకు కఠినంగా శిక్షించబడేలా చూసుకోవాలి. 2015 ఏప్రిల్ 11న ముస్లిం గుంపు వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకించడం పేరుతో నిర్వహించిన హింసాత్మక ప్రదర్శన ఆ చట్టాన్ని రూపొందించిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాదు, హిందువులపై హింసాత్మక దాడి, అయితే ఈ చట్టం తయారీలో హిందూ సమాజానికి ఎటువంటి పాత్ర లేదు మరియు ఇది పూర్తిగా రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ. దీని అర్థం వక్ఫ్ కేవలం ఒక సాకు మాత్రమే అని తెలియజేశారు. విశ్వ హిందూ పరిషత్ విశేషం సంపర్క కన్వీనర్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...ముర్షిదాబాద్‌ను హిందూ రహితంగా మార్చడమే అసలు లక్ష్యం. ఈ మతోన్మాద జిహాదీ ముఠా 200 కి పైగా హిందువుల ఇళ్ళు మరియు వాణిజ్య దుకాణాలను దోచుకుని, తగలబెట్టింది, వందలాది మంది హిందువులను తీవ్రంగా గాయపరిచింది మరియు ముగ్గురు పౌరులను దారుణంగా చంపింది. డజన్ల కొద్దీ మహిళలు కూడా అత్యాచారానికి గురయ్యారు. ఫలితంగా, 500కి పైగా హిందూ కుటుంబాలు ముర్షిదాబాద్ నుండి పారిపోవలసి వచ్చింది. వారి వద్దకు వెళ్లి ఆందోళన మరియు సహాయం చూపించే బదులు, శ్రీమతి మమతా బెనర్జీ అల్లర్లను ప్రేరేపించే ఇమామ్‌లను కలుస్తున్నారు, వారిలో ఒకరు ఒక రోజు ముందు "మమతా బెనర్జీ తనకు మద్దతు ఇవ్వకపోతే, ఆమెకు గుణపాఠం నేర్పుతానని" బెదిరించారు. ఇప్పుడు, ఈ వాస్తవాలన్నీ వెలుగులోకి వచ్చిన తర్వాత, మమతా జీ శరణార్థులకు సౌకర్యాలు కల్పించడానికి బదులుగా, వారిని బలవంతంగా జిహాదీలకు తిరిగి అప్పగించడానికి కుట్ర పన్నుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. నేటి బెంగాల్ పరిస్థితిని చూస్తే ఇది స్పష్టంగా తెలుస్తుంది.విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర సభ్యులు మాట్లాడుతూ బెంగాల్‌లో భారతదేశ సమాఖ్య నిర్మాణాన్ని నాశనం చేయడం ద్వారా తన ప్రభుత్వాన్ని మరియు ఓటు బ్యాంకును కాపాడుకోవడానికి మమతా ప్రభుత్వం ఎంతవరకైనా వెళ్ళగలదు. 2. బెంగాల్‌లో జాతీయ భద్రత ప్రమాదంలో ఉంది. బంగ్లాదేశీ, రోహింగ్యా చొరబాటుదారులను స్వేచ్ఛగా ప్రవేశించడానికి అనుమతిస్తున్నారు. వారి ఆధార్ కార్డులు తయారు చేయబడుతున్నాయి. పాకిస్తాన్ మరియు బంగ్లాదేశ్ ఉగ్రవాద సంస్థల కార్యకలాపాలు పెరుగుతున్నాయి. 3. హిందువులపై హింస పెరుగుతోంది మరియు కోర్టు ఆదేశాల మేరకు మాత్రమే హిందూ పండుగలకు అనుమతి ఉంది. వారికి భద్రత కల్పించే పారామిలిటరీ దళాలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. 4. హిందువుల ఉనికి ప్రమాదంలో ఉంది. శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. తృణమూల్ సామాజిక వ్యతిరేక శక్తులు మరియు జిహాదీ గూండాల నియంత్రణ మరియు దిశానిర్దేశంలో పరిపాలన పనిచేయవలసి వస్తుంది. విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర మీడియా కన్వీనర్ మాళిగి భానుప్రకాష్ మాట్లాడుతూ ఈ హింస ముర్షిదాబాద్ నుండి మొత్తం బెంగాల్ వరకు వ్యాపిస్తోంది. ఇప్పుడు ఇది బెంగాల్‌కే పరిమితం కాదు. కాబట్టి దేశ ప్రజలు వీటిని కోరుతున్నారు. 1. బెంగాల్‌లో వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలి. 2. బెంగాల్ హింసను ఎన్ ఐ ఏ దర్యాప్తు చేసి, దోషులను వెంటనే శిక్షించాలి.3. బెంగాల్‌లో శాంతిభద్రతల నియంత్రణను కేంద్ర భద్రతా దళాలకు అప్పగించాలి. 4. బంగ్లాదేశ్ మరియు రోహింగ్యా చొరబాటుదారులను గుర్తించి వారిని బహిష్కరించాలి. బెంగాల్, బంగ్లాదేశ్ మధ్య 450 కిలోమీటర్ల సరిహద్దులో మమతా బెనర్జీ ఆపివేసిన వైర్లు వేసే పనిని వెంటనే ప్రారంభించాలి. దేశ సార్వభౌమత్వాన్ని మరియు మత సామరస్యాన్ని కాపాడుకోవడానికి గౌ.రాష్ట్రపతి తక్షణ మరియు సత్వర చర్య తీసుకుంటారని మేము విశ్వసిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో... ప్రాంత కోశాధికారి సందడి మహేష్ గారు జిల్లా కార్యదర్శి నాగరాజు బజరంగ్దళ్ సంయోజక్ సాయిరాం జిల్లా సామాజిక సమరసతా ప్రముఖ జంపాల నవీన్ జిల్లా బజరంగ్దళ్ కార్యకర్తలు భగీరథ హరికృష్ణ సురేష్ యశ్వంత్ సాయినాథ్ రాము, ప్రఖండ కార్యదర్శులు జిల్లా బజరంగ్దళ్ కార్యకర్తలు భాజపా నాయకులు చంద్రమౌళి గారు ఆర్ఎస్ఎస్ సభ్యులు రామకృష్ణ రామాంజనేయులు, కుల సంఘాల ధార్మిక సంస్థల కార్యకర్తలు హాజరయ్యారు.

# ఆదివారం సంఘంలో ఉచిత మెగా వైద్య శిబిరం




సంఘం ఏప్రిల్. 19. శ్రీ చక్ర.సంఘంలోని శ్రీనివాస ప్రథమ చికిత్స ఆలయం జగన్మోహన్రావు హాస్పిటల్ నందు ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్ఎంపీ డాక్టర్ జగన్మోహన రావు ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరానికి సంబంధించి వివరాలు ఎలా వివరించారు. మాదాల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్. టు వారి సౌజన్యంతో కమ్యూనిటీ పేరా మెడికల్స్. ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. ఈ హాస్పటల్ నందు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వచ్చినటువంటి రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించడమే కాకుండా మందులు కూడా పంపిణీ చేయబడుతుందని జగన్మోహన్రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ మాదాల వెంకట తరుణ్. డాక్టర్ దుగ్గిపోయిన వెంకటేశ్వర్లు హాజరవుతారని ఆయన తెలిపారు. ఒక్కొక్క వైద్య అధికారి వారికి సంబంధించినటువంటి రోగాలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. దుగ్గిపోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కీళ్ల నొప్పులు నడుము నొప్పులు మోకాళ్ళ నొప్పులు కండరాల నొప్పులు కీళ్లవాతం వంటి రోగాలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా మాతాల వెంకట తరుణ్. ఈయన ఆధ్వర్యంలో గ్యాస్టిక్ ట్రబుల్ కడుపునొప్పి పరీక్షలు గడ్డలు చికిత్స చేయబడును. ఇంకా వివిధ రకాలకు సంబంధించిన వ్యాధులకు ఆయన వైద్య పరీక్షలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలందరూ సహకారం అందించి విజయవంతం చేయాలని ఆర్ఎంపీ డాక్టర్ జగన్మోహన్రావు తెలిపారు.

# కళ్యాణ బ్రహ్మోత్సవాలకు పట్టు వస్త్రాలు అందజేత



భీమవరం ఏప్రిల్ 19 శ్రీ చక్ర భీమవరం హౌసింగ్ బోర్డ్ కాలనీ శ్రీపద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 21 నుండి ప్రారంభమయ్యే 14వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలకు స్వామివారి ఆలయంలో అన్ని విగ్రహాలకు నూతన పట్టు వస్త్రాలను అందించారు. పట్టణానికి చెందిన మట్టా నలిని మోహన్, కనకదుర్గ భవాని దంపతులు శనివారం ఆలయ సభ్యులకు అందించారు. ఆలయ అర్చకులు పూజలు చేసి స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భక్తులందరూ పాల్గొనాలని కోరారు. ఆలయ అధ్యక్షులు కంతేటి వెంకటరాజు, కార్యదర్శి కుక్కల బాల, అర్చకులు పాణింగిపల్లి శ్రీనివాసాచార్యులు, జానపాటి మధు, కడలి వెంకటేశ్వరరావు, అల్లు రామారావు, కడలి ఫణి కుమార్, ఏడిద త్రిమూర్తులు, పద్మావతి మహిళా పారాయణం బృందం పాల్గొన్నారు.

## ఏబీసీడి అవార్డు అందుకున్న సిఐ కాళీ చరణ్ ను సత్కరించిన రాయలం కూటమి నాయకులు

భీమవరం : ఏప్రిల్ 19 శ్రీ చక్ర శాంతి భద్రతల రక్షణలో పోలీసులు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులోనే ఉంటారని రెండో పట్టణ సిఐ జి కాళీచరణ్ అన్నారు. ఇటీవలే సూటుకేస్లో డెడ్ బాడీ కేసును ఛేదించిన పోలిసు శాఖకు రాష్ట్రస్థాయిలో ఏబీసీడి అవార్డులను అందుకున్నారు. అవార్డు అందుకున్న సిఐ కాళీ చరణ్ ను రాయలం కూటమి నాయకులు అభినందించి సత్కరించారు. టీడీపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోళ్ల నాగబాబు, రాయలం కూటమి నాయకులు పత్తి హరివర్ధన్, యర్రంశెట్టి శివకృష్ణ, దరాబత్తుల శ్రీను మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో కీలకమైనది పోలీస్ శాఖ అని, ప్రజారక్షణలో వృత్తినే దైవంగా పోలీస్ అధికారులు భావిస్తారన్నారు. భీమవరం పరిసర ప్రాంతాల్లో జరిగిన అనేక కేసుల మిస్టరీలను చేదించడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉందన్నారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, అడిషనల్ ఎస్పీ భీమారావు, భీమవరం డిఎస్పి జయ సూర్య, కాళీ చరణ్ ప్రతిష్టాత్మకమైన ఏబిసిడి అవార్డు అందుకోవడం భీమవరం పట్టణానికి గర్వకారణమని అన్నారు. అవార్డు అందుకున్న సిఐ కాళీ చరణ్ ను ప్రజల తరపున గౌరవించుకున్నామన్నారు. కార్యక్రమంలో కూన శ్రీనివాస్, చెరుకువాడ సతీష్, వీరమల్లు శ్రీనివాస్, మెల్ల ప్రవీణ్, గర కనకరాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# చింతూరులో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర






చింతూరు,ఏప్రిల్19(శ్రీచక్ర):అల్లూరిసీతారామరాజు జిల్లా చింతూరు మండల కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం ఐటిడిఏ పిఓ అపూర్వ భరత్ నిర్వహించారు.చింతూరు ఐటీడీఏ నుండి ప్రధాన సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు. ప్రధాన సెంటర్లో మానవహారం చేపట్టి ఈ వ్యర్థాలను నిర్మూలిద్దాం అంటు అధికారులు,ఉద్యోగులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో అపూర్వ భారత్ మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్తు కోసం ఉన్నతమైన ఆలోచన చేయాలి అని అన్నారు.ఈ వ్యర్థాలను రీసైకిల్ చేద్దామని పిలుపునిచ్చారు.ప్రజలు స్వచ్ఛందంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని వారి వద్ద ఉన్న ఈ వ్యర్థాలను అధికారులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో పి.జగన్నాథం, ఎమ్మార్వో చిరంజీవి,ఎస్సై రమేష్, వీఆర్వో రామచంద్రరావు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు

# మడుగు పోలవరం అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం





వీరవాసరం ఏప్రిల్ 19( శ్రీ చక్ర )మహిళాభివృద్ధి మరియు స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ భీమవరం ప్రాజెక్టు పరిధిలో, వీరవాసరం మండలంలోని, మడుగు పోలవరం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ పక్షోత్సవంలో భాగంగా శనివారం అంగన్వాడి కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోతల్లి సంరక్షణ పోషణ ఆహారం అందించడంలో మెరుగైన సేవలు కోసం చెప్పడం జరిగినది .అంతేకాకుండా ఆరు నెలలు నిండిన పిల్లలకు తల్లిపాలుతో పాటు అనుబంధం ఆహారం పెట్టాలని ,రెండు సంవత్సరాల వరకు తల్లుపాలు పట్టాలని మరియు ప్రతి అంగన్వాడి కేంద్రంలో పిల్లల బరువు కోసం అంగన్వాడీ టీచర్ని ప్రతి తల్లి అడిగి తెలుసుకోవాలని పిల్లలు ప్రతి నెల బరువు ఎంతవరకు పెరగాలో వివరించారు. ఈ కార్యక్రమంలోఐ.సి.డి.ఎస్ సి.డి.పి.ఓ టి .కె.వి లక్ష్మీకాంతం ,సూపర్వైజర్ డి. గీతా , సర్పంచ్ పరమేశ్వరరావు , ఏ .ఎన్.ఎం భారతి , ఆశా కార్యకర్త విజయలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు సుజాత ,సత్య కళా, అరుణకుమారి, హెల్పర్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# గోసేవ – గోవిందుడి సేవయే

## డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే - ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు





ప్యాపిలి, ఏప్రిల్ 19 (శ్రీచక్ర): గోసేవ గోవిందుడిసేవ వేరుకాదని, ఒక్కటేనని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో తుగ్గలి మండలం, రామలింగాయ పల్లి గ్రామంలో వెలసిన శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశం గో ఆధారితమైన దేశమని, గో సేవ వల్ల గోవిందుని సేవతో పాటు దేశ సేవ కూడా చేసినట్లు అవుతుందన్నారు. ఈ సందర్భంగా వారు గోమాత విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, లక్ష్మీదేవి, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ. వన్నూరప్ప, నాగేష్, రంగన్న, డీలర్ శ్రీనివాసులు, చెన్నంపల్లి, రామయ్య , బలరాముడు, పరశురాముడు, రామ లక్ష్మన్న, ఎన్.శ్రీనివాసులు, వి.హరి, శ్రీరాములు, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

# శివరాం మృతి పార్టీకి తీరని లోటు

## -వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ వై ప్రదీప్ రెడ్డి

## -శివరాం మృతికి సంతాపం తెలియజేసిన ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి



మంత్రాలయం,ఏప్రిల్ 19, (శ్రీచక్ర : వైకాపా కార్యకర్త రచ్చుమర్రి శివరాం మృతి పార్టీకి తీరని లోటు అని వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి అన్నారు. శివరాం అనారోగ్యంతో శనివారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆయన రచ్చుమర్రి గ్రామానికి చేరుకుని శివరాం మృత దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. శివరాం మృతి పార్టీకి తీరనిలోటు , పార్టీ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. శివరాం మృతి కి ఎమ్మె ల్యే వై.బాలనాగిరెడ్డి సంతాపం వ్యక్తం. శివరాం సోదరుడు బంగారు బాబుకు పోన్ చేసి పరామర్శించి , అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యంగా ఉండలాన్నారు.అలాగే మంత్రాలయం మండల అధ్యక్షులు జి. భీమా రెడ్డి ,మండల ఉపాధ్యక్షులు/ మంత్రాలయం గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య వేరువేరుగా శివరాం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# శెలపాకలో అంబేద్కర్ విగ్రహం వద్ద సిసిటివి కెమెరా ఏర్పాటు

కాజులూరు, ఏప్రిల్ 19(శ్రీచక్ర)కాకినాడ జిల్లా ఎస్ పి జి.బిందు మాధవ్ ఆదేశాల మేరకు అంబేద్కర్ విగ్రహాల వద్ద సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలనే పిలుపు మేరకు గొల్లపాలెం ఎస్ ఐ ఎం మోహన్ కుమార్ గ శెలపాక యూత్, పెద్దలతో మాట్లాడి డా బి అర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసారు.గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ సూచనలు మేరకు వెంటనే స్పందించిన శెలపాక యూత్, పెద్దలు శనివారం ఇక్కడ సిసిటివి కెమెరాని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎస్సై మోహన్ కుమార్ మాట్లాడుతూ ఇదే తరహాలో మండలంలో ఉన్న అన్ని అంబేద్కర్ విగ్రహాల వద్ద ఆయా చోట్ల సంబంధిత సభ్యులు, ఆపేటలేదా గ్రామా పెద్దలు చొరవ తీసుకొని సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేయించుకోవాలని గొల్లపాలెం ఎస్ ఐ మోహన్ కుమార్ కోరారు .గతంలో చీకట్లవారి పేట, బందనపూడి గ్రామాలలో కూడా సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.



# బాలింతలకు,గర్భవతులకు తగిన పోషక ఆహారం ఎంతో ప్రాముఖ్యత...'

## అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సిడిపిఓ ముని కుమారి సూపర్వైజర్ ఐ. కృష్ణమ్మ..,



కోట ఏప్రిల్ 10 (శ్రీ చక్ర): కోట మండల కేంద్రంలో లోని తిన్నెలపూడి అంగన్వాడి కేంద్రంలో 1000 రోజుల ప్రాముఖ్యతను గర్భవతులకు,బాలింతలకు,నెల నుంచి రెండు సంవత్సరాల పిల్లల తల్లులకు ఐసీడీఎస్ సిడిపిఓ ముని కుమారి తెలియజేశారు.ఈ సందర్భంగా శనివారం సిడిపిఓ మునికుమారి మాట్లాడుతూ పోషణ పక్వాడ ప్రోగ్రాం ఏప్రిల్ 8వ తేదీ నుండి 22 వరకు నిర్వహించబడుతుందన్నారు.అనంతరం అంగన్వాడి సూపర్వైజర్ ఐ.కృష్ణమ్మ మాట్లాడుతూ బిడ్డ యొక్క జీవితంలో మొదటి 1000 రోజుల సంరక్షణ గురించి గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పిస్తూ పోషకాహారం గురించి క్లుప్తంగా అవగాహన చేస్తున్నామని తెలిపారు.అదేవిధంగా గర్భ దశ నుండి రెండు సంవత్సరాల వరకు బిడ్డ ఎదుగుదల గురించి,గర్భవతుల ఎత్తులను,బరువులను చూడడం జరిగింది.పిల్లల బరువులను ఎత్తులను ప్రతి నెల అంగన్వాడీ కేంద్రంలో చూపించుకోవాలని తల్లులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ మునికుమారి సూపర్వైజర్ ఐ.క్రిష్ణమ్మ,అంగన్వా టీచర్ మాదవి,శశి, సుజాత, ముత్యాలమ్మ, ఎమ్ ఎల్ హెచ్ పీ భార్గవి,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓమధ్యాహ్నం భోజనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్న ఎంఈఓ దారా.మస్తానయ్య





కోట ఏప్రిల్19(శ్రీ చక్ర) : కోట మండలంలోని వజ్జ వారి పాలెం ఎంపీపీ పాఠశాలనుస్థానికమండల విద్యాశాఖ అధికారి దారా. మస్తానయ్య శనివారం సందర్శించి తనిఖీ చేశారు.పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్నం పెడుతున్న భోజన మెనూ అమలు తీరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూవిద్యార్థులకుమధ్యాహ్నం పూట పెడుతున్న భోజనం సక్రమంగా నిర్వాహకులు వండి పెట్టాలన్నారు.దీనిపై ఎప్పటికప్పుడు స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేస్తూ ఉండాలని ఆయన సూచించారు.విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను విద్యార్థులకుఅందించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు మనోహర్, విద్యార్థులు ఉన్నారు.

# వీరశైవ లింగాయతులు రాజకీయంగా అభివృద్ధి చెందాలి

## -వీరశైవ లింగయత జాతీయ అధ్యక్షుడు ప్రవీణ్ కంకణ వడి

మంత్రాలయం ,ఏప్రిల్ 19,(శ్రీచక్ర) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వీరశైవ లింగాయితులు రాజకీయంగా అభివృద్ధి చెందాలని వీరశైవ లింగాయిత సంఘటిత వేదిక జాతీయ అధ్యక్షుడు ప్రదీప్ కంకణ వాడి పేర్కొన్నారు .శనివారం మంత్రాలయం చేరుకున్న ఆయనకు మంత్రాలయం మండల అధ్యక్షులు మూలింటి చంద్రశేఖర్ గౌడ్ స్వాగతం పలికారు.అనంతరం రాఘవేంద్ర స్వామి మఠానికి చేరుకున్న వారు గ్రామ దేవత మంచాలమ్మను , రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు .ఈ సందర్భంగా ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ, కర్ణాటక రాష్ట్రంలో వీర శైవులు రాజకీయంగా ఎంతో ఎత్తుకు ఎదిగి, ఉన్నత పదవులు అనుభవిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ లో వీరశైవ లింగాయితులు రాజకీయంగా అభివృద్ధి చెందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో వీరశైవ లింగాయితుల బలోపేతానికి కృషిచేసి , మండల, నియోజకవర్గ , జిల్లా రాష్ట్రస్థాయిలో సంఘటిత వేదికను తయారు చేసి వీరశైవ లింగాయితులను రాజకీయంగా ఎదుగుదలకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం మండల వీరశైవ లింగాయత సంఘటిత వేదిక గౌరవ అధ్యక్షుడు ఆడిటర్ శంకర్ స్వామి, ఉపాధ్యక్షుడు రుద్రయ్య స్వామి , ఎల్లా లింగస్వామి ,పరమేష్ గౌడు , పాండు గౌడు, రమేష్ చట్నీహల్లి రవి గౌడు మల్లి గౌడు తదితరులు ఆయనకు చాలా పూలమాలతో ఘనంగా సత్కరించారు .



# అధునాతనమైన వసతులతో కర్నూలు స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ అందుబాటులోకి తెచ్చాం

**రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేలా పటిష్ఠపరుస్తున్నాం**
**రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**





కర్నూలు, ఏప్రిల్ 19 (శ్రీచక్ర): అధునాతనమైన వసతులతో కర్నూలు స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ అందుబాటులోకి తెచ్చాం అని రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య,శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ లో ఏర్పాటు చేసిన లీనియర్ ఆక్సిలరేటర్, సి.టి.సిములేటర్ యంత్రాలు, ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్, మెడికల్ అంకాలజీ వార్డు లను రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ కలిసి ప్రారంభించారు..ఈ సందర్భంగా కాన్సర్ ఇన్స్టిట్యూట్ లోని అన్ని వార్డులను పరిశీలించి, దాదాపు రెండు గంటల సమయం పైగా రోగులతో ముచ్చటిస్తూ గడిపారు.. కేన్సర్ నివారణ విభాగము , అత్యవసర విభాగం, మెడికల్ ఆంకాలజీ వార్డ్ లను పరిశీలిస్తూ అక్కడే ఉన్న రోగులు తిప్పమ్మ, రాజేశ్వరి, సుప్రియ, చిన్నప్ప, రాజు లతో మాట్లాడుతూ వైద్యం ఏ విధంగా అందుతోంది, డాక్టర్లు బాగానే చూసుకుంటున్నారా, మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని రోగులను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం సూపర్ స్పెషాలిటీ లోని కార్డియో థోరాసిక్ వ్యాస్కులర్ సర్జరీ వార్డు ను పరిశీలిస్తూ బై పాస్ సర్జరీ చేయించుకున్న వారితో మాట్లాడుతూ వారి ఫీడ్ బ్యాక్ ను మంత్రి తీసుకున్నారు..రోగులు స్పందిస్తూ, డాక్టర్లు వైద్య సేవలు చాలా బాగా అందిస్తున్నారని, సమస్యలు లేవని చెప్పడంతో మంత్రి సంతోషించారు. అనంతరం విలేకరులతో మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏ ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో లేని విధంగా కేన్సర్ ఇన్స్టిట్యూట్ లో 28 కోట్ల రూపాయల విలువ గల అత్యాధునిక లీనియర్ ఆక్సిలరేటర్ ను, దాదాపుగా 2 కోట్ల 50 లక్షల రూపాయలు విలువ చేసే అనేక రోగ నిర్ధారణ పరికరాలను కూడా ప్రారంభించామన్నారు..తద్వారా రాష్ట్రంలో అధునాతమైన క్యాన్సర్ చికిత్స కర్నూలు లో అందబోతుందన్నారు. ఇప్పటికే కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల వైద్య రంగంలో విశిష్టమైన సేవలు అందిస్తోందన్నారు. సర్జికల్ ఆంకాలజీ, జనరల్ ఆంకాలజీ లలో ఊహకు అందని సర్జరీలను వైద్యులు చేశారన్నారు. 14 సంవత్సరాల అమ్మాయికి అత్యాధునిక బ్రెయిన్ సర్జరీ చేశారన్నారు.. ఈ విధంగా అత్యాధునిక పద్ధతిలో వైద్యులు అనేక సర్జరీలు చేశారన్నారు..వార్డులను పరిశీలించి రోగులను పరామర్శిస్తున్న సమయంలో వారు వైద్యులు అందిస్తున్న సేవలుపట్ల చాలా సంతృప్తి వ్యక్తం చేశారని మంత్రి పేర్కొన్నారు. వైద్యులు రోగులకు అందిస్తున్న సేవలు చాలా బాగున్నాయని మంత్రి వైద్యులను వైద్య సిబ్బందిని అభినందించారు.. ఇదే విధంగా రోగులకు అందించే వైద్య సేవలను కొనసాగించాలని మంత్రి సూచించారు.. రాష్ట్రంలోనే గర్వించదగ్గ వైద్య సంస్థగా, వైద్య కళాశాలగా కర్నూలు ఆస్పత్రిని తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. సంవత్సరం కిందట సమీక్ష నిర్వహించినప్పుడు వైద్య రంగంలో అనేక కొరతలు కనిపించాయన్నారు.. ప్రధానంగా డాక్టర్ల కొరత ఉండేదని, 40 శాతం డాక్టర్ల కొరత ఉంటే ఇటీవలే రీడిప్లాయిమెంట్ చేయడం జరిగిందన్నారు.. అందులో భాగంగా ఆదోని, ఇతరత్రా ప్రాంతాల నుండి డాక్టర్లను, బోధన సిబ్బందిని కర్నూలుకి తీసుకొని వస్తే కేవలం 6 నుండి 7 శాతం మాత్రమే టీచింగ్ స్టాఫ్ కొరత ఉందన్నారు.. అసిస్టెంట్ ప్రొఫెసర్ లు, కింది స్థాయిలో ఇంకా కొరత ఉందని వాటిని రిక్రూట్మెంట్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.. గత ప్రభుత్వం రిక్రూట్మెంట్ జీరో వేకెన్సీ పాలసీ అని చెప్పారు కానీ సిబ్బంది నియామకంలో చాలా కొరత ఉందన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేలా పటిష్టపరిచే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఈ అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. 2018 సంవత్సరంలో కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉన్న సమయంలో కేంద్రం నుండి 60 శాతంతో రాష్ట్రం నుండి 40 శాతంతో 120 కోట్ల రూపాయలతో స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ మంజూరు అయిందన్నారు... ఐతే కేంద్రం నుండి నిధులు విడుదల అయినప్పటికీ పనులు మొదలు పెట్టకుండా గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలు కాలయాపన చేశారన్నారు.. రాయలసీమలో చాలామంది పేద ప్రజలు ఉన్నారని, క్యాన్సర్ కేసులు ఏటా పెరుగుతూ పోతున్నాయన్నారు.. 2022 సంవత్సరంలో 73 వేల కొత్త క్యాన్సర్ కేసులు వస్తే అందులో 41 వేల మంది ప్రాణాలు కోల్పోయారన్నారు..అయినా కూడా గత ప్రభుత్వం కేన్సర్ ఇన్స్టిట్యూట్ పై శ్రద్ధ పెట్టలేదన్నారు.అధునాతమైన వైద్య సేవలు అందించడానికి డాక్టర్లు సిద్ధంగా ఉన్నారని, వారికిన్ఫ్రా స్ట్రక్చర్, ఎక్విప్మెంట్, సర్జికల్ ఫెసిలిటీ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు..కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ పై ప్రత్యేక శ్రద్ధ వహించి సమీక్షలు నిర్వహించుకుని 3 నెలల పాటు ఏమి కొరతలు ఉన్నాయని విషయాలను గుర్తించేందుకుగాను ఒక ఏడిఎమ్ఈ ని నియమించడం జరిగిందన్నారు.. 45 కోట్ల రూపాయలు విలువైన అధునాతమైన పరికరాలకు 3 నెలల్లో సమకూర్చామన్నారు.. అదే విధంగా మౌలిక సదుపాయాలను కూడా కల్పించామన్నారు.. కొంతమంది ప్రత్యేక బోధన సిబ్బంది రావాల్సి ఉందని, వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.. మార్చి 30 వ తేది నాటికి క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ మౌలిక సదుపాయాలు పూర్తి చేసుకుని, టెక్నీషియన్లు డాక్టర్లు స్పెషలిస్టులు సూపర్ స్పెషలిస్టులు కూడా అందుబాటులోకి రావాలని లక్ష్యాన్ని పెట్టడం జరిగిందని, కానీ మార్చి 4 వ తేదీకే నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిచేసి ట్రైల్ బేస్ మీద అనేక రకాలైన సర్జరీలు చేసి ఉచితంగా వైద్య సేవలు అందించారన్నారు.. ఈ విధంగా సేవాభావం అంకితభావం ఉన్న డాక్టర్లు ఉన్నప్పుడు వారిని మోటివేట్ చేసి వారికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ విషయాలను గత ప్రభుత్వం మరిచినప్పటికీ మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్య రంగంపై రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సమీక్షలు నిర్వహించి వైద్యులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు.. కేంద్ర ప్రభుత్వం నుండి వైద్య రంగానికి సంబంధించి సహాయ సహకారాలు అందుతున్నాయన్నారు.. ప్రత్యేకించి వైద్య రంగానికి 15 వ కమిషన్ కింద నిధులు వస్తున్నాయన్నారు.. ఆయుష్మాన్ భారత్ హెల్త్ మిషన్ఇన్ఫ్రాస్ట్రక్చర్ కింద కూడా పెద్ద ఎత్తున నిధులు లభిస్తున్నాయన్నారు. కింది స్థాయి పీహెచ్సీ నుండి కూడా వైద్య సేవలు పటిష్టంగా అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ లో కేవలం ఆంధ్రప్రదేశ్ కి సంబంధించిన రోగులే కాకుండా కర్ణాటక, తెలంగాణ నుండి వచ్చి ట్రీట్మెంట్ తీసుకుంటున్నారని మంత్రి పేర్కొన్నారు.ప్రైవేట్ ఆస్పత్రులలో 20 నుండి 25 లక్షల వరకు అందించే వైద్యాన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా అందిస్తున్నారని విషయాన్ని అదేవిధంగా రోగులను వైద్యులు కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్నారని విషయాన్ని ప్రజలలోకి తీసుకొని వెళ్లాల్సిన బాధ్యత మీడియాపై ఉందని మంత్రి సూచించారు. కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, ఏపీఎంఎస్ఐడి సి చైర్మన్ శ్రీనివాసరావు , జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య,అకడమిక్ డి ఎం ఈ డా.రఘునందన్, జి జి హెచ్ సూపరింటెండెంట్ డా .వెంకటేశ్వర్లు,మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టి నరసమ్మ, కేన్సర్ ఇన్స్టిట్యూట్ వైద్యులు, వివిధ కార్పొరేషన్ ల చైర్మన్లు, డైరెక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## హసన్ బాధ సర్పంచ్ ఆద్వర్యంలో స్వర్ణఆంధ్ర - స్వచ్ఛఆంధ్ర






రామచంద్రపురం, ఏప్రిల్ 19(శ్రీచక్ర)రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" ఈ వ్యర్థాల ప్రత్యేక నివారణ కార్యక్రమం శనివారం హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆద్వర్యంలో నిర్వహించారు. ఉదయం 10 గంటలకు సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించి గ్రామస్థులకు ఎలక్ట్రానిక్ వస్తువుల నివారణ కొరకు అవగాహన కల్పించారు. సర్పంచ్ మాట్లాడుతూ మనం మన ఇంటిని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మనం సమాజ హితం కోసం పాటుపడినట్లేనని, మనం చేసే ఇటువంటి చిన్న చిన్న స్వచ్ఛత కార్యక్రమాలు సమాజానికీ ఎంతో మేలు చేకూరుస్తుందని తద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని తెలియజేశారు. అనంతరం సచివాలయం సిబ్బంది,గ్రామస్థులు జెడ్ పి పి హెచ్ స్కూల్ విద్యార్థులతో కలిసి "ఈ వెస్ట్ ను తగ్గించు భవిషత్ ను రక్షించు"అను నినాదంతో గ్రామ ప్రజలకు అవగాహన కలుస్తూ ర్యాలీ నిర్వహించారు.అందరూ కలిసి మానవహారం చేయగా పంచాయతీ కార్యదర్శి కాశి రాకేష్ కుమార్ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, గ్రామ బీజేపీ నాయకులు దొంతంశెట్టి ఓం ప్రకాష్, వార్డ్ సభ్యులు,పంచాయతీ కార్యదర్శి కాశి రాకేష్ కుమార్ వి ఆర్ ఓ నరహరశెట్టి సత్తిబాబు,సచివాలయం పంచాయతీ ఇతర సిబ్బందితో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి సుభాష్ చేతుల మీదుగా పలు కార్యక్రమాలు ప్రారంభం



రామచంద్రపురం, ఏప్రిల్ 19(శ్రీచక్ర)రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా ఆదివారం పలకరామాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు శనివారం పార్టీ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు.ఉదయం 8.30 గంటలకు రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు జన్మదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం (హౌసింగ్ బోర్డ్ కాలనీ) ఆ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 9.30 గంటలకు రామచంద్రపురం పట్టణంలోని వి ఎస్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినాన్ని పురస్కరించుకుని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్, సేవ్ ద పీపుల్ ఆర్గనైజేషన్, కెటిసి ఎడ్యుకేషనల్ ఇనిట్యూషన్స్ ఆధ్వర్యంలో జరిగే మెగా ఉచిత మెడికల్ క్యాంప్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 3. 00 గంటలకు రామచంద్రపురం పట్టణంలోని రత్నంపేట నందు డా.శ్రీహరి చౌదరి హాస్పిటల్ ఎదురుగా రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ నూతన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొంటారు.సాయంత్రం 4.00 గంటలకు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రామచంద్రపురం నియోజకవర్గ పార్టీ కార్యాలయం లో చంద్రన్న ఉద్యోగ భవన్ ఛాంబర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొంటారని పేర్కొన్నారు

## మధుమేహ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి : డాక్టర్ చప్పిడి.



కాజులూరు, ఏప్రిల్ 19(శ్రీచక్ర) ప్రతి ఒక్కరూ మధుమేహ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని ప్రతి మూడు లేదా ఆరు నెలలకు ఒకసారి ఈ షుగర్ పరీక్షలు చేయించుకోవాలని హెల్త్ అవేర్ సంస్థ అధ్యక్షులు వెనుకబడిన తరగతుల సంక్షేమ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు .హెల్త్ అవేర్ సంస్థ పిఎన్జి కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్, న్యూరోపతి పరీక్షల శిబిరం నిర్వహించారు .ఈ శిబిరంలో 60 మందికి వైద్య పరీక్షలు , పాదాలు న్యూరోపతి గురించి పరీక్షలు నిర్వహించారు అలాగే కాలేయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మంచి ఆసమతుల్యమైన ఆహారాన్ని తీసుకోవాలని జంక్ ఫుడ్స్ కొవ్వు ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తినకూడదని ఫ్యాటీ లివర్ అలాగే హెపటైటిస్ బి ఎక్కువగా ప్రబలుతున్నాయని ప్రజలు జాగ్రత్త వహించాలని ఏదైనా లివర్ సంబంధించిన రుగ్మతలు వచ్చినప్పుడు వెంటనే గ్యాస్ట్రోఎంటరాలజీ వైద్యుని సంప్రదించాలని ఈ సందర్భంగా చప్పిడి తెలియజేశారు .కార్యక్రమంలో పి అండ్ జి కంపెనీ ప్రతినిధులు నాగమణి శ్యామల భవాని దుర్గ హెల్త్అవేర్ కోశాధికారి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## కోట మండలంలోని నార్త్ గిరిజన కాలనీ, జరుగుమల్లి పాఠశాలల విలీనంపై పునరాలోచించాలని కలెక్టర్ కు వేడుకోలు...,

**గిరిజన విద్యార్థులు,తల్లితండ్రుల కోసం తిరుపతి జిల్లా కలెక్టర్ కాళ్ల మీద పడిన జలీల్ అహ్మద్..!**
**ప్రాధమిక పాఠశాల విలీనంపై వద్ద జలీల్ అహ్మద్ ను చుట్టుముట్టి ప్రాధేయపడిన నార్త్ గిరిజన కాలనీ వాసులు..,**
**ఎక్కడికి రమ్మన్నా వస్తాం.. మా కాలనీ కోసం ఇదొక్కటి చేయండి చాలు ఋణపడి ఉంటామని కన్నీరు మున్నీరైన కాలనీ వాసులు...!!**
**ఈ సమస్య పరిష్కారం కాకపోతే 35 మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకమని కలెక్టర్ కు వివరించిన జలీల్..,**
**నార్త్ గిరిజన కాలనీ పాఠశాల నుండి సుమారు 2 కిలోమీటర్లు నడవాల్సిన పరిస్థితి..**
**చదువుపై అనాసక్తికి ఆస్కారమయ్యే పరిస్థితులు..,**
**గిరిజన విద్యార్థ తల్లితండ్రుల తరపున జలీల్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్,ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్..,**

కోట ఏప్రిల్ 19 (శ్రీ చక్ర) :గూడూరులో శనివారం జరిగిన స్వర్ణాంధ్ర స్వ చ్ఛాంధ్ర కార్యక్రమంలో మనసును కదిలించే ఓ సంఘటన చోటు చేసుకుంది. తిరుపతిజిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్,సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనన్ లు హాజరైన ఈ కార్యక్రమానికి కోట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ పాల్గొన్నారు. కోట పంచాయతీ పరిధిలోని నార్త్ గిరిజన కాలనీ ప్రాధమిక పాఠశాలను 3,4,5 తరగతి విద్యార్థులను 2 కిలోమీటర్ల దూరంలోని జరుగుమల్లి పాఠశాలలో విలీనం చేయడంపై అభ్యంతరాలను కలెక్టర్ కు వివరించి, ఒప్పించే క్రమంలో ఒక్కసారిగా కలెక్టర్ పాదాల మీద తెలుగుదేశంపార్టీ మైనారిటీ నాయకుడు షేక్ జలీల్ అహ్మద్ పడడం ఆశ్చర్యానికి గురిచేసింది.కోట మండలం నార్త్ గిరిజన కాలనీ ప్రాధమిక పాఠశాల విద్యార్థులను జరుగుమల్లి పాఠశాలకు తరలిస్తే డ్రాపవుట్స్ అమాంతం పెరిగి అక్షరాస్యతా శాతం పడిపోయే అవకాశం ఉందని కలెక్టర్ కు వివరించారు.ఆదర్శ పాఠశాల విద్యా విధానం అమలు సదుద్దేశ్యమైనప్పటికీ గిరిజన విద్యార్థుల తల్లితండ్రులు సదరు పాఠశాలకు పంపడానికి అనాసక్తిగా ఉన్న నేపథ్యంలో విద్యార్థుల తల్లితండ్రులు తరపున ప్రతినిధిగా సమస్యను తెలియజేస్తున్నానని కలెక్టర్ కు తెలిపారు.ఈ సమస్యపై ఈ పాటికే గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, డిప్యూటీ డీఈఓ,కోట ఎంఈఓ-1,కోట మండల అధికారులందరికీ క్షుణ్ణంగా వివరించామని, వినతిపత్రాలు అందజేశామని తెలియజేసారు. కలెక్టర్, ఎమ్మెల్యేలు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని నాయకుడైనప్పటికీ తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎమ్మెల్యే,సబ్ కలెక్టర్, వందలాది మంది అతిధులు,సభికుల సమక్షంలో కలెక్టర్ కాళ్ల మీద పడి ప్రాధేయపడిన జలీల్ అహ్మద్ కృషిని వారు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారు. జలీల్ అహ్మద్ ను ప్రజానాయకుడిగా కోట మండల ప్రజలు కొనియాడుతున్నారు.ఈ కార్యక్రమంలో కోట మండలం తెలుగుదేశంపార్టీ నాయకులు నెల్లూరు మోహన్ రెడ్డి,దారా సురేష్,ఎమ్.శ్రీధర్ రెడ్డి,షేక్ మస్తాన్ బాష,తదితరులు పాల్గొన్నారు.






# కోసిగిలో వంద పడకల ఆసుపత్రిని నిర్మించాలి

### -ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు.. బీజేపీ నియోజకవర్గ ఇన్ చార్జ్ విష్ణు వర్ధన్ రెడ్డి వినతి..



మంత్రాలయం, ఏప్రిల్ 19(శ్రీచక్ర) : మంత్రాలయం నియోజకవర్గం, కోసిగి లో వంద పడకల ఆసుపత్రిని నిర్మించాలని ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ను మంత్రాలయం నియోజకవర్గం బీజేపీ ఇన్ చార్జ్ ఎన్ విష్ణు వర్ధన్ రెడ్డి వినతిపత్రం సమర్పించారు. శనివారం ఆయన బీజేపీ నాయకులతో కలిసి కర్నూలు లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శ్యాలవతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మంత్రాలయం నియోజకవర్గంకు కోసిగి కేంద్ర బిందువు అని దీని వల్ల నియోజకవర్గ ప్రజలకు వైద్య సేవలు అందుతాయని ఆయన తెలిపారు. అనంతరం కోసిగి మండల అధ్యక్షులు వీరారెడ్డి, బుల్లి లక్ష్మన్న, సీనియర్ నాయకులు బంగారయ్య, హాల్వి దర్గా మైబుబుడికాంబల్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి... సిపిఐ డిమాండ్



చింతూరు,ఏప్రిల్ 19(శ్రీచక్ర): పోలవరం ముంపు ప్రాంతంలో అర్హులందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని సిపిఐ నాయకులు శింగు.నరసింహారావు డిమాండ్ చేశారు.కూనవరం, విఆర్ పురం మండల ప్రజలకు ఈ మండలాల్లోనే పునరావాసం ఏర్పాటు చేయాలని అన్నారు.శనివారం పొట్టబత్తుల.సురేష్ అధ్యక్షతన కూనవరం,విఆర్ పురం మండల కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు శింగు.నరసింహారావు మాట్లాడుతూ పోలవరం ముంపుకు గురవుతున్న ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేసే విషయంలో ప్రభుత్వం చెప్పేదానికి ఆచరించే దానికి సంబంధం లేకుండా ఉందని దుయ్యబట్టారు.అధికారుల నిర్లక్ష్యం వలన అర్హులైన వారి పేర్లు లబ్ధిదారులు జాబితాలో చేర్చలేదని ఆరోపించారు. పోలవరం వలన ముంపునకు గురవుతున్న అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చట్టంలో నిర్వాసితుడే మొదటి లబ్ధిదారుడు కావాలని ఉందని కానీ ప్రభుత్వం ఈ విషయం ఇప్పటివరకు గుర్తించినట్లు కనిపించడం లేదని విమర్శించారు.ఇటీవల ప్రభుత్వం థర్డ్ పార్టీ సర్వే పేరుతో అనేకమంది అర్హులను తొలగించే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు.సిపిఐ డివిజన్ కార్యదర్శి గుజ్జ.మోహన్ రావు మాట్లాడుతూ కూనవరం, విఆర్ పురం మండలాల్లో నివాసానికి సాగుకు అనుకూలమైన అటవి భూములు ఉన్నాయని ప్రభుత్వం వెంటనే సర్వే చేసి ఇక్కడే నివాసం ఉంటామని కోరుకున్న ప్రజలందరికీ ఇండ్ల స్థలాలు, ప్రతి కుటుంబానికి ఒక హెక్టారు సాగుభూమి కేటాయించాలని డిమాండ్ చేశారు.ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మరియు ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు సిపిఐ పోరాడుతుందని చెప్పారు.గ్రామ గ్రామాన మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కూనవరం మండల కార్యదర్శి లంబు.శ్రీనివాసరావు, వి ఆర్ పురం మండల కార్యదర్శి కర్నాటి.రాంబాబు (ఏసు),సూరం వెంకటేశ్వర్లు, పుట్టి.కృష్ణార్జునరావు, ఎడ్ల గణేష్ ,సూరం ముత్యం, పుట్టి గణపతి, బుడపటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మన ఇండ్లు లాగే - మన కార్యాలయాలు

నంద్యాల ఏప్రిల్ 19శ్రీచక్ర) – ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ్ ఆంధ్ర–స్వచ్ఛ్ దివస్" కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ లు సర్కిల్ డీఎస్పీ ఆఫీసుల యందు మరియు హెడ్ క్వార్టర్ నందు గల జిల్లా పోలీస్ కార్యాలయ పరిసరాలు,మోటర్ వెహికల్ విభాగం, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్యాలయాలు, ఆయుధ విభాగం, కాన్ఫరెన్స్ హాల్ పరిసరాలు, స్పెషల్ బ్రాంచ్, పాస్పోర్ట్ కార్యాలయం, సైబర్ క్రైమ్ కార్యాలయం ఇలా అన్ని విభాగాల నందు గల సిబ్బంది ఈ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేశారు. పారలు, గుణపం చేతపట్టి పిచ్చి మొక్కలను తొలగించారు. చిన్న చిన్న గుంతలు పూడ్చారు. మన ఇల్లు లాగానే మన కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ను పరిశుభ్రపరచడంలో సహాయ పడుతుందని నమ్ముతూ నేటి నుండి నాతోటి వారికి స్వచ్ఛతపై అవగాహన కల్పించడానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు .

# రమణీయం,రథోత్సవం జాలవాడి శ్రీభీమరాయ స్వామి రథోత్సవం











పెద్దకడబూరు, ఏప్రిల్, 19 (శ్రీ చక్ర):– పెద్దకడబూరు మండల పరిధిలోని జాలవడి గ్రామంలో వెలసిన జాలవడి శ్రీ భీమరాయ స్వామి పిలిస్తే పలికే దేవుడు అని భక్తుల నమ్మకం, ఆపదలో ఉన్నప్పుడు ఆదుకునే అపార దైవ గల భక్తి జాలవడి శ్రీ భీమ భీమరాయ స్వామి అని భక్తుల కోరికలు తీర్చే ఆరాధ్యదైవుడే జాలవడి శ్రీ భీమరాయుడు అని భక్తులకు అపార నమ్మకం కలిగినది. ఉదయం ఐదు గంటల నుండి 6 గంటల 30 నిమిషాల వరకు గణపతి పూజా, లింగార్చన, స్వాములవారికి ఆకు పూజా, కుంకుమార్చన, పుష్పార్చన మహా మంగళ హారతులు సమర్పించారు. సాయంత్రం 5 గంటల నుండి గంగ నాగప్ప తాత ఇంటి దగ్గర నుండి ఉత్సవ మూర్తిని నేల తాళాలతో గుడి దగ్గరకు వచ్చి రథోత్సవం నందు అధిష్టించి మహారథోత్సవ కార్యక్రమాలు జరుగునని శ్రీ భీమరాయ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు టి.నాగరాజు స్వామి, ఆలయ ధర్మకర్త జి.విరూపాక్ష రెడ్డి తెలిపారు.జాలవడి శ్రీ భీమరాయ స్వామి రథోత్సవాన్ని అశేష జనవాహిని మధ్య భక్తులు భారీ సంఖ్యలో తరలి రావడంతో చుట్టుప్రక్కల గ్రామీణ ప్రాంత ప్రజలే కాకుండా, జాలవడి గ్రామ ప్రాంత ప్రజలు, ఆంధ్ర, తెలంగాణ,కర్ణాటక తదితర రాష్ట్రాల నుండి వచ్చే భక్తులు భారీగా తరలి రావడంతో గ్రామమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. భారీ సంఖ్యలో భక్తులు తరలి రావడంతో జాలవడి శ్రీ భీమరాయ స్వామి రథోత్సవాన్ని అశేష భక్తజన సందోహం మధ్య ఊరేగించారు. రథోత్సవం సందర్భంగా భారీగా భక్తులు తరలి రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టిగా పటిష్ట భద్రత ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా వైయస్ఆర్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి వై.పురుషోత్తం రెడ్డి, వైసిపి గ్రామ అధ్యక్షులు అప్పిరెడ్డి భీమరెడ్డి, జి. శర్మప్ప గౌడ్, వైసిపి సీనియర్ నాయకులు పొరెడ్డి బసవన్న గౌడ్, ఎద్దుల ఈరన్న, కమ్మిగిరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణ అందరు బాధ్యత

### పారిశుధ్యం నిర్వహణ నిరంతర ప్రక్రియ పారిశుధ్యంపై గళం విప్పిన పురప్రజలు ఆర్డిఓ దేవరకొండ అఖిల







రామచంద్రపురం, ఏప్రిల్ 19(శ్రీచక్ర)నిత్యజీవితంలో పారిశుద్ధ్య నిర్వహణ అనేది నిరంతర ప్రక్రియ అని దాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా నిర్వహించాలని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం రామచంద్రపురం పురపాలక సంఘం కార్యాలయం వద్ద భారీ స్థాయిలో పట్టణ ప్రజలు ,అధికారులు , బారీగా చేరుకుని పారిశుద్ధ్య నిర్వహణపై గళం విప్పారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడవ శనివారం ఈ కార్యక్రమం రామచంద్రపురం పట్టణంలో మున్సిపల్ ఆఫీస్ వద్ద నుండి అన్నా కాంటీన్ వరకు మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దేవరకొండ అఖిల, మంత్రి సుభాష్ తండ్రి సత్యం ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.డి.ఓ అఖిల మాట్లాడుతూ పట్టణ స్థాయిలో పారిశుధ్య నిర్వహణ సంతృప్తి కరంగానే ఉందని పేర్కొన్నారు. గ్రామస్థాయికి వచ్చేసరికి ఆశించినంత మేర ఫలితం ఉండడం లేదని అన్నారు.. ప్రభుత్వాలు మారిన, పేర్లు మారిన పారిశుధ్య నిర్వహణ నిరంతర ప్రక్రియ అని అఖిల పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేపట్టిన ప్రజలు అవగాహన కలిగించుకోవడంలేదన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రతి ఇంటింటికి వస్తున్నారని వారికి చెత్తను నేరుగా అందించి పారిశుద్ధ్య నిర్వహణకు ప్రజలంతా సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్వామి నాయుడు, మున్సిపల్ మేనేజర్ పి ఎస్ ఆర్ మూర్తి,జూనియర్ కాలేజీ విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, డ్వాక్రా మహిళలు, తదితరులు భారీస్థాయిలో తరలివచ్చి పాల్గొన్నారు.

# పార్టీకి ప్రజలకు మధ్య వారదులు కె ఎస్ ఎస్ సారధులు

### టిడిపి సీనియర్ నేత గన్ని కృష్ణ





రామచంద్రపురం, ఏప్రిల్ 19(శ్రీచక్ర) తెలుగుదేశం పార్టీకి ప్రజలకు మధ్య వారదులుగా కుటుంబ సాధికారక సారధులు క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీను బలోపేతానికి కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు మంత్రి తండ్రి సత్యం , గన్ని కృష్ణ లు పిలుపునిచ్చారు. కుటుంబ సాధికార సారధుల ద్వారా పార్టీను బలోపేతం చేయడంతో పాటు, ప్రభుత్వం చేపట్టే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలిసేలా ఉపయోగపడుతుందని సత్యం,రామచంద్రపురం సంస్థా గత ఎన్నికల అబ్జర్వర్ గన్ని కృష్ణ అన్నారు. తెలుగుదేశం పార్టీ మండల ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్చార్జిలతో శనివారం రామచంద్రపురం లయన్స్ క్లబ్ లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సాధికార సారధుల ప్రక్రియ విజయవంతంగా సాగిందన్నారు. పార్టీ కోసం కష్టపడిన నాయకులను, కార్యకర్తలను గుర్తించి వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కె ఎస్ ఎస్ కార్యక్రమం విజయవంతంగా చేపట్టిన తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పై మొలగవల్లి గ్రామంలో ర్యాలీ..

ఆలూరు.శ్రీచక్ర) . మండలం పరిధిలోనే మొలగవల్లి గ్రామంలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పై గ్రామ సర్పంచ్ మోహన్ రాజ్ ఆదేశాల మేరకు పంచాయతీ సెక్రెటరీ వెంకట్ నాయుడు ఆధ్వర్యంలో హాస్పిటల్స్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది ఆశా వర్కర్లు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సెక్రెటరీ వెంకట్ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా సెక్రటరీ వెంకట్ నాయుడు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పై ప్రతిజ్ఞ లు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట్ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈరోజు గ్రామంలో ఉండే వేస్ట్ మెటీరియల్ ను సేకరణ చేయడం జరిగిందన్నారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మొలగవల్లి వైద్య అధికారిని డాక్టర్ మల్లేశ్వరి, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, పంచాయతీ సూపర్వైజర్ కురువ రామాంజనేయులు, వీరేష్, పారిశుద్ధ కార్మికులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



# వెల్ల పీహెచ్సీ వద్ద అగ్ని ప్రమాదల నివారణపై అవగాహన



రామచంద్రపురం, ఏప్రిల్ 19(శ్రీచక్ర)రామచంద్రపురం మండలం వెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆంధ్రప్రదేశ్ విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ , సంయుక్త ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు పురస్కరించుకుని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఏప్రిల్ 14 వ తేదీ నుండి 20వ వరకు జరుగే కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెల్ల ఆవరణం నందు అగ్ని ప్రమాదములు సంబంధించినప్పుడు తీసుకునే నివారణ చర్యలు గురించి మాక్ డ్రిల్లు నిర్వహించి సిబ్బందికి ప్రజలకు అవగాహన కల్పించారు. ఫైర్ ఆఫీసర్ ఎస్ నాగేశ్వరరావు ఈసందర్భంగా మాట్లాడుతూ గృహములలో, ఆఫీసుల్లో, కర్మాగారంలో, గోదాములలోను, గడ్డివాముల్లో, గుడిసెల్లో అగ్ని ప్రమాదాలు జరుగుతాయని, అలాగే గ్యాస్ లీకేజీల వల్ల అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయనితెలిపారు . చిన్నపిల్లల వద్ద అగ్గిపెట్టెలు, టపాసులు, మండే పదార్థాలు ఉంచకూడదని పేర్కొన్నారు. కరెంటు వైర్లు అతుకులు లేకుండా చూసుకోవాలని తెలిపారు. హాస్పటల్లో, కర్మాగారంలలో కచ్చితంగా రెండు అగ్నిమాపక యంత్రాలు ఉండాలని సూచించారు. డాక్టర్ వి వి లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ దుస్తులకు నిప్పు అంటుకున్నప్పుడు పరిగెట్టకుండా నేలపై దొర్లి దుప్పటి చుట్టుకోవాలిని కాలిన శరీర భాగాలపై చల్లని నీటిని పోయాలిని తెలిపారు. డాక్టర్ అలేఖ్య మాట్లాడుతూ పొగతో నిండిన గదులలో మోకాళ్ళతో ప్రాకుతూ బయటకు రావలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ సూపర్వైజర్ జి .కమల్ శేష , సూపర్వైజర్లు కే శ్రీనివాస్ , రత్నం , లీడింగ్ ఫైర్ మాన్ ఐ వి సుబ్రహ్మణ్యం , ఫైర్ మాన్ లు చీకట్ల వీరబాబు , జి మహేష్ , ఏవివి మూర్తి, ఆరోగ్య సిబ్బంది తదితర ప్రజలు పాల్గొన్నారు.

# షుగర్ పేషెంట్లు ఈ రోజు నుండి మీరు తినే ఫుడ్స్ లో ఈ 7 ఆహారాలను మినహాయించాలి!




నేడు మనం అనుసరిస్తున్న జీవనశైలితో మధుమేహం మామూలే కాదు, వ్యాధి రోజురోజుకూ పెరుగుతోంది. అధిక రక్త చక్కెర స్థాయిలు గుండెపోటు, స్ట్రోక్, మూత్రపిండాల వ్యాధి లేదా అనేక ఇతర తీవ్రమైన అనారోగ్యాల ప్రమాదాన్ని పెంచుతాయి. మధుమేహం పూర్తిగా నయం కాదు, కానీ సరైన ఆహారం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా దీనిని నియంత్రించవచ్చు. డయాబెటిక్ పేషెంట్లు తినేవాటిలో, త్రాగే విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. స్వీట్లను తగ్గించడమే కాదు, మీరు మీ రోజువారీ ఆహారంలో చేర్చుకునే ప్రతి ఆహారం గురించి అవగాహన ఉండాలి. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఆహారంలో దూరంగా ఉండవలసిన కొన్ని ఆహారపదార్థాల గురించి ఈరోజు కథనం. ఆల్కహాల్ తీసుకునే ముందు ఈ ఆహారాలు తినడం మంచిది, శరీరంలో విషాన్ని తొలగిస్తాయిఆల్కహాల్ తీసుకునే ముందు ఈ ఆహారాలు తినడం మంచిది, శరీరంలో విషాన్ని తొలగిస్తాయి వైట్ గ్రెయిన్ వైట్ బ్రెడ్, పాస్తా మరియు బియ్యం శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లకు ఉదాహరణలు. ప్రాసెసింగ్ సమయంలో ఫైబర్స్ తొలగించబడతాయి. ఫలితంగా, ఈ ఆహారాలు మీ రక్తంలో చక్కెర స్థాయిలను నేరుగా ప్రభావితం చేస్తాయి. రుచిగల పెరుగు సాధారణ పెరుగు మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా మంచిది. కానీ పెరుగులోని వివిధ రుచులు అస్సలు ఆరోగ్యకరమైనవి కావు. సువాసనగల పెరుగులను సాధారణంగా కొవ్వు లేని లేదా తక్కువ కొవ్వు పాలతో తయారు చేస్తారు మరియు కార్బోహైడ్రేట్లు మరియు చక్కెరలు అధికంగా ఉంటాయి, ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి.: మధుమేహాన్ని రివర్స్ చేయడానికి జీవనశైలి మార్పులు ఏమిటం మధుమేహాన్ని రివర్స్ చేయడానికి జీవనశైలి మార్పులు ఏమిటి?పానీయాలు చక్కెర పానీయాలు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. ఈ రకమైన పానీయాలలో అదనపు చక్కెర ఉంటుంది, అలాగే ప్రోటీన్, కొవ్వు లేదా ఫైబర్ ఉండదు. బంగాళదుంపలు బంగాళదుంపలు ఎక్కువగా తినడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం ఉంది. బంగాళదుంపలు అధిక ఉవ వర్ణానికి చెందినవి. సోడా డబ్బా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచినట్లే, ఒక కప్పు బంగాళదుంపలు కూడా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. తీపి అల్పాహారం తృణధాన్యాలు మధుమేహ వ్యాధిగ్రస్తులు అల్పాహారంగా స్వీట్లు తినకూడదు. చాలా తృణధాన్యాలు ఎక్కువగా ప్రాసెస్ చేయబడతాయి మరియు చాలా కార్బోహైడ్రేట్లను కలిగి ఉంటాయి, ఇవి నేరుగా చక్కెరగా మారుతాయి. తీపి అల్పాహారం తృణధాన్యాలు మధుమేహ వ్యాధిగ్రస్తులు అల్పాహారంగా స్వీట్లు తినకూడదు. చాలా తృణధాన్యాలు ఎక్కువగా ప్రాసెస్ చేయబడతాయి మరియు చాలా కార్బోహైడ్రేట్లను కలిగి ఉంటాయి, ఇవి నేరుగా చక్కెరగా మారుతాయి. పండ్లు అత్తిపండ్లు, ద్రాక్ష, మామిడి, చెర్రీస్ మరియు అరటిపండ్లు కార్బోహైడ్రేట్లు మరియు ఫ్రక్టోజ్ అని పిలువబడే సహజ చక్కెరలను కలిగి ఉంటాయి, ఈ పండ్లు త్వరగా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. ఈ పండ్లు మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఖచ్చితంగా మంచివి కావు. కాబట్టి వీటిని తక్కువగా తినడం లేదా తినకపోవడమే మంచిది.పోట్ మిల్క్ ఓట్ మిల్క్లో మాల్టోస్ అనే నిర్దిష్ట రకం చక్కెర ఉంటుంది, ఇది అధిక గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. ఇతర రకాల కార్బోహైడ్రేట్ల మాదిరిగా కాకుండా, మాల్టోస్ రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతుంది.

# ఆల్కహాల్ తీసుకునే ముందు ఈ ఆహారాలు తినడం మంచిది, శరీరంలో విషాన్ని తొలగిస్తాయి



మద్యపానం ఆరోగ్యానికి మంచిది కాదు, మేము మద్యపానాన్ని ప్రోత్సహించడం లేదు. చాలా మంది మద్యం ఆరోగ్యానికి మంచిది కాదని తెలిసినా తాగుతుంటారు. మితంగా మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరం కాదని ఓ అధ్యయన నివేదిక చెబుతోంది. కానీ అతిగా తాగితే శరీరానికి హాని కలుగుతుంది. ఆల్కహాల్ తాగే ముందు కొన్ని ఆహారాలు తినడం వల్ల ఆల్కహాల్ శరీరాన్ని అధిగమించకుండా నిరోధించవచ్చు. ఆ ఆహారాలు ఏమిటో చూద్దాం:షుగర్ పేషెంట్లు ఈ రోజు నుండి మీరు తినే ఫుడ్స్ లో ఈ 7 ఆహారాలను మినహాయించాలి!ఆతిజీఎవబివబ టతివబి: షుగర్ పేషెంట్లు ఈ రోజు నుండి మీరు తినే ఫుడ్స్ లో ఈ 7 ఆహారాలను మినహాయించాలి! గుడ్డు ఖాళీ కడుపుతో మద్యం సేవించవద్దు. ఆల్కహాల్ తాగే ముందు గుడ్లు తినడం మంచిది. కడుపు నిండితే ఆల్కహాల్ తీసుకోవడం తగ్గుతుంది. అలాగే ఖాళీ కడుపుతో సేవిస్తే త్వరగా నిండుగా ఉండడంతో పాటు శరీర సమతుల్యత కోల్పోయి మృదువుగా మారుతుంది. ఓట్స్ ఓట్స్ తినడం వల్ల కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది. ఓట్స్ తినడం వల్ల ఆల్కహాల్ కాలేయాన్ని ప్రభావితం చేయకుండా నిరోధించవచ్చు, కానీ మితంగా మాత్రమే. అరటిపండు అరటిపండ్లు ఎలక్ట్రోలైట్ అసమతుల్యతను నివారిస్తాయి. ఆల్కహాల్ తాగడం వల్ల శరీరంలోని నీటిశాతం తగ్గుతుంది మరియు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది, ఇది జరగకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. పుల్లటి పెరుగు త్వరగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది!కానీ ఎలాతినాలి?ఇక్కడ కొన్నిచిట్కాలుజపుల్లటి పెరుగు త్వరగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది!కానీ ఎలాతినాలి?ఇక్కడ కొన్నిచిట్కాలు సాల్మన్ సాల్మన్ చేపలో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి, ఇది ఆల్కహాల్ యొక్క ప్రతికూల ప్రభావాలను నివారిస్తుంది. సాల్మన్ చేపలో ప్రోటీన్ అధికంగా ఉంటుంది, ఇది ఆల్కహాల్ శరీరం త్వరగా గ్రహించకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. పెరుగు సాధారణంగా ఆల్కహాల్ తాగేటప్పుడు పెరుగును తినరు, కానీ పెరుగు తీసుకోవడం వల్ల శరీరంపై ఆల్కహాల్ వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను నివారించవచ్చు. బెర్రీలు మద్యం సేవించే ముందు బెర్రీలు తినాలి. దీంతో శరీరంలో డీహైడ్రేషన్‌ను నివారించవచ్చు. మధుమేహాన్ని రివర్స్ చేయడానికి జీవనశైలి మార్పులు ఏమిటి? మధుమేహాన్ని రివర్స్ చేయడానికి జీవనశైలి మార్పులు ఏమిటి? ద్రాక్షపండు మద్యం సేవించే ముందు ద్రాక్షపండు తినడం మంచిది. ఇది ఫ్యాటీ లివర్ సమస్యను నివారిస్తుంది. పుచ్చకాయ మరియు కీరదోసకాయ ఆల్కహాల్ తాగే ముందు పుచ్చకాయ మరియు కీరకాయలను తింటే మంచిది, ఇది శరీరంలో నీటి శాతం మెయింటెయిన్ చేయడానికి సహాయపడుతుంది. అలాగే శరీరానికి పోషకాలు అందుతాయి.

# మీ ముఖం తాజాదనంతో మెరిసిపోవడానికి పుదీనాను ఇలా ఉపయోగించండి...



చర్మ సంరక్షణ కోసం పుదీనాను ఉపయోగించడం గురించి మీరు ఎప్పుడైనా ఆలోచించారా? పుదీనా ఆహారంలో మాత్రమే కాకుండా చర్మం మరియు జుట్టు సంరక్షణలో కూడా ఉపయోగించే ఒక అద్భుత పదార్థం. ఇది మీ శరీరం, చర్మం మరియు జుట్టుకు వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. పుదీనా జీర్ణక్రియలో సహాయపడుతుంది మరియు ఎసిడిటీని తొలగిస్తుంది. నిర్దిష్ట ఫైటోకెమికల్స్ ఉనికి పుదీనా ఆకుల యొక్క చికిత్సా ప్రయోజనాలకు కారణమవుతుంది. ఈ ఫ్లేవనాయిడ్లు, ఫినాల్స్ మరియు కెరోటినాయిడ్లు సహజంగా లభించే యాంటీఆక్సిడెంట్ సమ్మేళనాలు మీ చర్మానికి అద్భుతాలు చేస్తాయి. జిడ్డు చర్మం ఉన్నవారు మొటిమలు వచ్చే అవకాశం ఉంది. ఈ సమస్యను కూడా ఎఫెక్టివ్ గా తొలగిస్తుంది. పుదీనా ఆకుల యొక్క శక్తివంతమైన శోథ నిరోధక ప్రభావాలు పొడి, దురద చర్మం మరియు కోతలు, గాయాలు మరియు దోమల కాటులను సమర్థవంతంగా నయం చేస్తాయి.పుదీనా యొక్క ఈ అద్భుతమైన ప్రయోజనాల గురించి ఇప్పుడు మీరు తెలుసుకోబోతున్నారు. మెరిసే చర్మం కోసం దీన్ని ఉపయోగించే కొన్ని అద్భుతమైన మార్గాలు ఇక్కడ ఉన్నాయి. మొటిమలు మరియు మచ్చలను వదిలించుకోవడానికి రోజ్ వాటర్ ఇలా ఉపయోగించండిమొటిమలు మరియు మచ్చలను వదిలించుకోవడానికి రోజ్ వాటర్ ఇలా ఉపయోగించండి పుదీనా మరియు అరటిపండు ఫేస్ ప్యాక్ అరటిపండ్లలో విటమిన్లు, పొటాషియం, అమైనో ఆమ్లాలు, జింక్ మరియు చర్మానికి పోషణ మరియు తేమను అందించే ఇతర పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అవి డ్యామేజ్‌ని నివారిస్తాయి మరియు మొటిమల మచ్చలను కవర్ చేస్తాయి. ఈ ఫేస్ ప్యాక్‌లో పుదీనా ఉంటుంది. ఇది చర్మం యొక్క ఆరోగ్యాన్ని మరియు స్థితిస్థాపకతను మెరుగుపరుస్తుంది, ఇది మెరుస్తూ ఉంటుంది. ఎలా ఉపయోగించాలి?: పండిన అరటిపండు తొక్క తీసి ముక్కలుగా కోయాలి. వాటికి కొన్ని పుదీనా ఆకులను వేసి మెత్తగా రుబ్బాలి. ఈ ప్యాక్‌ను ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల పాటు ఉంచి, చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. పుదీనా టోనర్ మీ ముఖం నిస్తేజంగా మరియు అలసిపోయిన చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చేందుకు పుదీనా టోనర్ ఒక పర్ఫెక్ట్ హోం రెమెడీ. ఇది మీ చర్మాన్ని పునరుజ్జీవింపజేసి కాంతివంతం చేస్తుంది. ఎలా ఉపయోగించాలి?: ఒక కప్పు పుదీనా ఆకులను తరిగి పక్కన పెట్టుకుని పుదీనా టోనర్‌ని తయారు చేసుకోవాలి. ఒకటిన్నర కప్పుల నీటిని మరిగించి, తరిగిన పుదీనా ఆకులను వేసి, మూతతో కప్పి, మంటను ఆపివేయండి. నీరు చల్లారిన తర్వాత, దానిని వడకట్టి శుభ్రమైన, పొడి బాటిల్‌లో నిల్వ చేసి టోనర్‌గా ఉపయోగించండి. పుదీనా మరియు ముల్తానీ మిట్టి చర్మానికి అనుకూలమైన పదార్థాలతో సమృద్ధిగా ఉన్న ముల్తానీ మిట్టి వేసవి మరియు వర్షాకాలం వల్ల వచ్చే మొటిమలు మరియు మచ్చలను తగ్గించడంలో ప్రయోజనకరంగా ఉంటుంది. చమురును నియంత్రించడానికి ఇది ఉత్తమమైన ఉత్పత్తులలో ఒకటి. ముల్తానీ మిట్టిని పుదీనా ఆకులతో కలిపి తింటే రెట్టింపు ప్రయోజనాలు లభిస్తాయి. ఈ పుదీనా ఫేస్ ప్యాక్ మీ చర్మానికి పోషణనిస్తుంది మరియు అదనపు జిడ్డును తొలగిస్తుంది. ఇది మీ చర్మం యొక్క తేమ సమతుల్యతను పునరుద్ధరించడంలో సహాయపడే తేనె మరియు పెరుగును కలిగి ఉంటుంది. ఎలా ఉపయోగించాలి?: ఒక టీస్పూన్ పెరుగులో ఒక టీస్పూన్ ముల్తానీ మిట్టి కలపాలి. పుదీనా ఆకులను గ్రైండ్ చేసి అందులో వేయాలి. కొన్ని చుక్కల తేనె వేసి అన్నింటినీ బాగా కలపాలి. ఈ ఫేస్ ప్యాక్‌ని మీ ముఖంపై 15 నిమిషాల పాటు అప్లై చేయండి. అప్పుడు, మీ ముఖాన్ని నీటితో కడగాలి. పుదీనా మరియు రోజ్‌వాటర్ సీరం ఎర్రబడిన చర్మాన్ని ఓదార్పు చేయడానికి ఉత్తమమైన పదార్థాలలో ఒకటి రోజ్ వాటర్. మరోవైపు, గ్లిజరిన్ యొక్క మాయిశ్చరైజింగ్ లక్షణాల ద్వారా మీ చర్మం యొక్క రూపాన్ని మెరుగుపరుస్తుంది. పుదీనా ఆకులు మొటిమలను నయం చేయడంలో సహాయపడతాయి మరియు వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తాయి. మీరు ఈ పదార్థాలన్నింటినీ మిళితం చేసినప్పుడు, మీరు ఏదైనా చర్మ సమస్యకు ఆచరణాత్మకంగా చికిత్స చేయగల శక్తివంతమైన ఫేస్ సీరమ్‌ను సృష్టించవచ్చు. ఈ లైట్ ఫేస్ సీరమ్ యొక్క రోజువారీ ఉపయోగం ఆరోగ్యకరమైన, సమస్య లేని చర్మాన్ని నిర్వహించడానికి సిఫార్సు చేయబడింది. ఎలా ఉపయోగించాలి? 8-10 పుదీనా ఆకులను పేస్ట్‌లా గ్రైండ్ చేసి, ఆ పేస్ట్‌ను గాజు పాత్రకు బదిలీ చేయండి. దానికి 10 మి.లీ రోజ్ వాటర్ కలపండి. దానికి 7-8 చుక్కల గ్లిజరిన్ వేసి బాగా కలపాలి. మిశ్రమాన్ని శీతలీకరించండి మరియు అన్నింటినీ కలిపి ఉంచండి. మరుసటి రోజు కంటెంట్‌లను వడకట్టి, అన్నింటినీ శుభ్రమైన సీసాలోకి బదిలీ చేయండి. మీ చర్మం చికాకుగా మరియు పొడిగా అనిపించినప్పుడల్లా ఈ సీరమ్‌ను మీ ముఖంపై' స్ప్రే చేసుకోండి

# 'సూపర్‌ఫుడ్' ఏలకులు ఆకలిని పెంచుతాయి, కొవ్వును కాల్చేస్తాయి, పొట్ట కరిగిపోతుంది: అధ్యయనం

మన వంటగదిలో లభించే మొత్తం మసాలా దినుసులు ఎంత ప్రయోజనకరమైనవి, వాటి గురించి మీలో చాలా మందికి తెలుసు మరియు కొంతమందికి తెలియకపోవచ్చు. చిన్న ఏలకులు చెప్పడానికి ఒక చిన్న మసాలా కానీ దాని వాసన ఆహారాన్ని చాలా రుచిగా చేస్తుంది. ఏలకులు ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో ప్రసిద్ధి చెందిన మసాలా మరియు ఒక వెచ్చని మూలికా రుచి మరియు యూకలిప్టస్, పుదీనా మరియు మిరియాలు మిళితం చేసే సువాసనను కలిగి ఉంటుంది. చిన్న ఏలకులను ఆకుపచ్చ ఏలకులు అని కూడా పిలుస్తారు మరియు సాధారణంగా మనం దీనిని ఖీర్, బిర్యానీ, కూర లేదా టీలో సమృద్ధిగా ఉపయోగిస్తాము. ఈ సుగంధ మసాలా వంటకాలకు రిఫ్రెష్ రుచిని జోడించడమే కాకుండా, వాటిని ఒక స్థాయిలో ఆరోగ్యకరమైనదిగా చేస్తుంది. ఏలకులు ఆరోగ్యాన్ని పెంపొందించే ముఖ్యమైన నూనెలను కలిగి ఉంటాయి. అదనంగా, ఇది యాంటీఆక్సిడెంట్ మరియు యాంటీబయాటిక్ లక్షణాలను కలిగి ఉంటుంది మరియు జీర్ణ ఆరోగ్యానికి ప్రయోజనం చేకూరుస్తుంది. ఏలకులు వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది ఆరోగ్యకరమైన లక్షణాలతో నిండి ఉంది. ఏలకులు కూడా బరువు తగ్గడంలో సహాయపడతాయని తేలింది. మధుమేహాన్ని రివర్స్ చేయడానికి జీవనశైలి మార్పులు ఏమిటి? మధుమేహాన్ని రివర్స్ చేయడానికి జీవనశైలి మార్పులు ఏమిటి? ఆఐ పబ్లిషింగ్ ద్వారా హీలింగ్ ఫుడ్స్ అనే పుస్తకం ప్రకారం, "జీర్ణసంబంధమైన సహాయం, తరచుగా మూత్రవిసర్జన చేయడంలో ప్రయోజనకరమైనది మరియు శరీర కొవ్వును మరింత సమర్థవంతంగా కరిగించడానికి సహాయపడుతుంది." అజీర్ణం, మలబద్ధకం మరియు నీరు నిలుపుదల వంటి పరిస్థితులను నిర్వహించడంలో కూడా సహాయపడుతుంది, ఏలకులు ఒక ముఖ్యమైన బరువు తగ్గించే మసాలా. ఇలాంటి పరిస్థితులను అరికట్టాలంటే రోజూ యాలకుల నీటిని తాగడం ఉత్తమమైన మార్గాలలో ఒకటిగా చెప్పబడింది. మీరు దీన్ని మీ ఆహారంలో ఎందుకు చేర్చుకోవాలి మరియు ఆరోగ్యకరమైన రీతిలో బరువు తగ్గడానికి దీన్ని ఎలా ఉపయోగించాలో మేము మీకు చెప్తాము.

# మాంసాహారులా..? అయితే మీ ఆహారంలో మటన్ ఎక్కువగా చేర్చుకోండి ఎందుకంటే ఇందులో లాభాలు చాలా ఉన్నాయి!!

మాంసాహార ఆహారాలలో మటన్ ఆరోగ్యకరమైనది. మరియు మటన్ కూడా అత్యంత ప్రజాదరణ పొందిన మాంసాహార ఆహారం. మటన్ తినడం వల్ల శరీరంలోని అనేక సమస్యలు నయమవుతాయి. ముఖ్యంగా కాన్పు సమస్యలు, అంగస్తంభన సమస్యలు ఉన్నవారు చికెన్ మానేసి మటన్ తినడం మంచిది. దీనికి ప్రధాన కారణం మటన్‌లో విటమిన్ బి1, బి2, బి3, బి9, బి12, ఇ, కె, కోలిన్, ప్రొటీన్లు, మంచి కొవ్వులు, అమినో యాసిడ్లు, మాంగనీస్, కాల్షియం, ఐరన్, జింక్, కాపర్, ఫాస్ఫరస్, సెలీనియం వంటి మినరల్స్ ఉంటాయి. మరియు ఎలక్ట్రోలైట్స్ సోడియం, పొటాయం ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ మొదలైన వాటిలో కూడా సమృద్ధిగా ఉంటుంది.ఆల్కహాల్ తీసుకునే ముందు ఈ ఆహారాలు తినడం మంచిది, శరీరంలో విషాన్ని తొలగిస్తాయిఆల్కహాల్ తీసుకునే ముందు ఈ ఆహారాలు తినడం మంచిది, శరీరంలో విషాన్ని తొలగిస్తాయి మటన్ లో ఇన్ని న్యూట్రీషియన్స్ ఉంటే.. తింటే ఎన్ని లాభాలు వస్తాయో ఒక్కసారి ఆలోచించండి. సరే, ఇప్పుడు మటన్ తినడం వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో చూద్దాం. గుండె బలపడుతుంది మటన్ గుండెను బలపరుస్తుంది. మటన్‌లో సంతృప్త కొవ్వు తక్కువగా ఉంటుంది మరియు అసంతృప్త కొవ్వు ఎక్కువగా ఉంటుంది, ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పుల్లటి పెరుగు త్వరగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది!కానీ ఎలాతినాలి?ఇక్కడ కొన్నిచిట్కాల:పుల్లటి పెరుగు త్వరగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది!కానీ ఎలాతినాలి?ఇక్కడ కొన్నిచిట్కాలు కొలెస్ట్రాల్ స్థాయిలు మటన్‌లో అసంతృప్త కొవ్వులు పుష్కలంగా ఉంటాయి, ఇవి శరీరంలోని మంచి కొవ్వుల నాణ్యతను పెంచుతాయి మరియు చెడు కొవ్వులను తొలగిస్తాయి. కాబట్టి మటన్ తింటే శరీరంలో కొలెస్ట్రాల్ సమస్యను దూరం చేసుకోవచ్చు. మధుమేహాన్ని రివర్స్ చేయడానికి జీవనశైలి మార్పులు ఏమిటి?ఖీవలవతీబవ ఆతిజీఎవబివబ: మధుమేహాన్ని రివర్స్ చేయడానికి జీవనశైలి మార్పులు ఏమిటి? బరువును తగ్గిస్తుంది త్వరగా బరువు తగ్గాలనుకునే వారు మటన్ తినడం చాలా మంచిది. ఎందుకంటే ఇందులోని ప్రొటీన్ ఆకలిని అరికట్టి, ఎక్కువసేపు ఆకలిగా అనిపించకుండా చేస్తుంది. మరియు ఇందులో కొవ్వు పదార్థాలు తక్కువగా ఉండటం వల్ల బరువు పెరగకుండా చేస్తుంది. గర్భిణీ స్త్రీలకు మంచిది గర్భధారణ సమయంలో మహిళలు రక్తహీనతకు గురవుతారు. కాబట్టి గర్భిణీలు మటన్ తింటే అందులోని ఐరన్ హిమోగ్లోబిన్ స్థాయిని పెంచి శరీరంలో రక్త ప్రసరణను పెంచుతుంది. ఇది ముఖ్యంగా గర్భాశయంలో సాధారణ రక్త ప్రసరణకు దారితీస్తుంది. క్యాన్సర్‌ను నివారిస్తుంది మీరు మటన్ తింటే, ఇందులో బి విటమిన్లు, సెలీనియం మరియు కోలిన్ ఉంటాయి, ఇవి శరీరాన్ని ఎలాంటి క్యాన్సర్ నుండి కాపాడతాయి. పురుషులను బలపరుస్తుంది మటన్‌లో టార్పెడో మరియు బైల్ వాటర్ ఉంటాయి. ఇవి పురుషుల వంధ్యత్వ సమస్యలను నయం చేస్తాయి. ఇక మగవారు మటన్ ఎక్కువగా తింటే శారీరక బలం కూడా పెరుగుతుంది. బహిష్టు నొప్పి మటన్ లో ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల శరీరంలో మంచి నాణ్యమైన రక్తాన్ని ప్రోత్సహిస్తుంది మరియు అంతర్గత గాయాలను నివారిస్తుంది. ముఖ్యంగా మహిళలు మటన్ ఎక్కువగా తింటే బహిష్టు సమయంలో తీవ్రమైన నొప్పి రాకుండా చూసుకోవచ్చు. మధుమేహాన్ని నయం చేస్తుంది క్రమం తప్పకుండా మటన్ తింటే అందులోని పోషకాలు మధుమేహాన్ని నివారిస్తాయి. ముఖ్యంగా మటన్ తినడం ద్వారా టైప్-2 మధుమేహాన్ని నివారించవచ్చు. జీవక్రియను పెంచుతుంది మటన్ లో ఉండే నియాసిన్ అనే విటమిన్ శరీరంలోని జీవక్రియను పెంచి శక్తిని మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది మటన్‌లో ఉండే విటమిన్లు, మినరల్స్ మరియు ఇతర పదార్థాలు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా వారానికి రెండు సార్లు మటన్ తింటే మీ శరీరంలో సానుకూల మార్పు కనిపిస్తుంది. మెదడుకు మంచిది విద్యార్థులకు చికెన్ కంటే ఎక్కువ మటన్ ఇస్తే మెదడు చురుకుదనం పెరిగి జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఫలితంగా పిల్లలు చదువులో రాణిస్తారు. ఒత్తిడిని దూరం చేస్తుంది మీరు చాలా ఒత్తిడిలో ఉన్నప్పుడు, మటన్ తినడం వల్ల ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చు మరియు మీరు మంచి అనుభూతి చెందుతారు.






# అసలు సూర్య కళ్లల్లో ఉన్న మ్యాజిక్ ఏంటీ?



: సూర్య..కోలీవుడ్, టాలీవుడ్ ప్రేక్షకుల్లో ప్రత్యేక స్థానాన్ని సొంతం చేసుకున్న హీరో ఆయన. వివాదాలకు దూరంగా ఉంటూ సినిమానే లోకంగా విభిన్నమైన పాత్రలు, సినిమాలతో జయాపజయాలకు భిన్నంగా కెరీర్‌ని కొనసాగిస్తున్నారు. కొత్త తరహా సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన హీరో సూర్య 'కంగువా'తో భారీ డిజాస్టర్‌ని ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఈ మూవీ ఫ్లాప్‌తో కొంత నిరాశకు గురైన ఆయన ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ విభిన్నమైన ప్రాజెక్టులలో నటిస్తున్నారు. తెలుగులో ఏం చేస్తుందో.. కార్తీక్ సుబ్బరాజ్ డైరెక్షన్‌లో 'రెట్రో', ఆర్.జె.బాలాజీ దర్శకత్వంలో డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్‌తో పాటు వెట్టరిమారన్ డైరెక్షన్‌లో 'వడివాసల్' మూవీ చేస్తున్నారు. ఇందులో వెట్రిమారన్ 'వడివాసల్' ప్రీ ప్రొడక్షన్ దశలో ఉండగా ఆర్.జె. బాలాజీ రూపొందిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. ఇక కార్తీక్ సుబ్బరాజ్ రూపొందిస్తున్న 'రెట్రో' మూవీ అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని రిలీజ్‌కు రెడీ అవుతోంది. రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ మూవీ మే 1న తమిళంతో పాటు తెలుగులోనూ భారీ స్థాయిలో రిలీజ్ కాబోతోంది. ఇందులో సూర్యకు జోడీగా బుట్టబొమ్మ పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది. అంతే కాకుండా శ్రియ ఇందులోని ఓ స్పెషల్ సాంగ్‌లో మెరవబోతోంది. సినిమా రిలీజ్‌కు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఈ మూవీ ప్రమోషన్స్‌ని తెలుగులో పూజా హెగ్డేతో టీమ్ మొదలు పెట్టింది. ఈ సందర్భంగా సోషల్ మీడియాపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన పూజా హెగ్డే హీరో సూర్య కళ్లల్లో ఉన్న మ్యాజిక్ గురించి మాట్లాడి ఆశ్చర్యపరిచింది 'సూర్య కళ్లల్లో ఏదో సూపర్ పవర్ ఉంది. అంతే కాకుండా ఆయన కళ్లల్లో వెయ్యికి పైగా ఎక్స్‌ప్రెషన్స్ ఉన్నాయి. ఒక్కోసారి అర్థం చేసుకోవడం చాలా కష్టంగా ఉంటుంది. కానీ ఒక్కో సారి చాలా ఈజీగా ఉంటుంది. ప్రతి షాట్‌కు ఆయన ఒరిజినల్‌గా, చాలా నిజాయితీగా నటిస్తారు. అది ఆయనతో కలిసి నటించే వాళ్లకు చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. మీ సీక్రెట్ ఏంటీ? ఇన్నేళ్లుగా అదే ఫిజిక్‌ని మెయింటైన్ చేస్తూ కళ్లతో ఎలా మ్యాజిక్ చేస్తున్నారు? అని సూర్యని అడిగాను. అయితే ఆయన ఆ రహస్యం ఏంటన్నది చెప్పలేదు' అని తెలిపింది బుట్టబొమ్మ.

# స్టార్ బాయ్‌కి అది బిగ్ ఛాలెంజ్‌గా మారిందిగా!

తెలుగు ప్రేక్షకులు రొటీన్ సినిమాలని అంగీకరించడం లేదు. కోవిడ్ తరువాత నుంచి ప్రేక్షకుల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్న విషయం తలిసిందే. ప్రపంచ సినిమాపై పట్టు సాధించడం, ఓటీటీల్లో వివిధ భాషలకు సంబంధించిన సినిమాలు, కొత్త తరహా కథలు చూడటంతో రొటీన్ కథలతో వచ్చే మూవీస్‌ని నిర్దాక్షిణ్యంగా తిరస్కరిస్తున్నారు. దీంతో మన వాళ్లు కొత్త కాన్సెప్ట్‌లకే పట్టంకడుతున్నారు. ప్రేక్షకులు ఇంత క్లారిటీతో ఉంటే స్టార్ బాయ్ సిద్ధూ మాత్రం ఇందుకు భిన్నంగా అడుగులు వేస్తున్నాడు. చాలా రోజుల తరువాత 'డీజె టిల్లు' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకుని స్టార్ బాయ్‌గా మారిన సిద్ధూ పాపులర్ అయిన టిల్లుని మర్చిపోవడం లేదు. ప్రతి సినిమాకు అదే క్యారెక్టర్‌ని ఫాలో అవుతుండటం పలువురిని షాక్ కు గురి చేస్తోంది. 'డీజె' టిల్లు' తరువాత సీక్వెల్ అంటూ చేసిన 'టిల్లు స్క్వేర్' ఫరవాలేదు అనిపించింది. పెద్దగా కథ లేకుండా టిల్లు క్యారెక్టర్‌తో మ్యాజిక్ చేయాలని ప్రయత్నించాడు కానీ ఆ స్థాయిలో మాత్రం ప్రేక్షకుల్ని ఆకట్టుకోలేకపోయాడు. ఆ విషయాన్ని గ్రహించలేకపోయిన సిద్ధూ మరోసారి హిట్ కోసం టిల్లు క్యారెక్టర్‌నే నమ్ముకుని 'జాక్' సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్ట్ చేసిన ఈ మూవీ స్పై యాక్షన్ కామెడీగా రూపొందింది. స్పై థ్రిల్లర్‌ని తన చేతివాటంతో కంగాళీ చేసిన సిద్ధూ ఫైనల్ అవుట్ పుట్ వచ్చే సరికి సగం వండేసి వదిలిన వంటకంగా మార్చడంతో ప్రేక్షకులు ఈ ప్రాజెక్ట్‌కు షాక్ ఇచ్చారు. రీసెంట్‌గా విడుదలైన ఈ సినిమా ప్రేక్షకుల్ని ఏమాత్రం ఎట్రాక్ట్ చేయలేక బాక్సాఫీస్ వద్ద బోల్తాకొట్టేసి సిద్ధూకు షాక్ ఇచ్చింది. ఈ సినిమా ఫలితంతో అయినా టిల్లు ఫీవర్‌ని వీడి కొత్త తరహా పాత్రతో ప్రేక్షకుల



ముందుకు రావడం తప్ప వేరే గత్యంతరం లేదనే సంకేతాల్ని అందించింది. ఈ మూవీ తరువాత సిద్ధూ జొన్నలగడ్డ నటిస్తున్న మూవీ 'తెలుసు కదా'. కాస్ట్యూమ్స్ డిజైనర్ నీరజ కోన ఈ మూవీ ద్వారా డైరెక్టర్‌గా పరిచయం అవుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ గత ఏడాది ఆగస్టు లో మొదలైంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌ని బట్టి చూస్తుంటే 90వ దశకం నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని తెలుస్తోంది. ఈ సినిమా ఇప్పుడు స్టార్ బాయ్ సిద్ధూకు బిగ్ ఛాలెంజ్‌గా మారింది. టిల్లు ఫ్లేవర్ లేకుండా హిట్ కొడతాడా? లేక మళ్లీ అదే ఫార్ములాని నమ్ముకుని కెరీర్‌ని ఇబ్బందుల్లోకి నెట్టుకుంటాడా? అన్నది తెలియాలంటే సినిమా విడుదల వరకు వేచి చూడాల్సిందే.

# జర్మనీ అమ్మాయితో ప్రేమలో సూపర్‌స్టార్ కొడుకు!



ఇప్పటివరకూ ఏ సినీపరిశ్రమలో ఇలాంటి నటవారసుడిని చూడలేం. టాలీవుడ్ లో అగ్ర హీరోల కొడుకులు హీరోలే.. విలన్లు, కమెడియన్ల కొడుకులు కూడా హీరోలే. హీరో అయితే ఇండస్ట్రీని ఏలేయొచ్చని ఆశ. కానీ ఈ స్టార్ హీరో కొడుక్కి అలాంటి ఆలోచనలేవీ లేవు. అందుకే అప్పుడప్పుడు గెస్టులా అడపాదడపా సినిమాలు చేస్తున్నాడు తప్ప పూర్తి స్థాయిలో స్టార్ అవ్వాలని అనుకోవడం లేదు. అసలింతకీ ఇలాంటి భిన్నమైన హీరో ఎవరు? అంటే.. మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ కుమారుడు ప్రణవ్ మోహన్ లాల్. ఇప్పుడు అతడి గురించి ఓ కొత్త విషయం తెలిసింది. అతడు కొన్నేళ్లుగా మలయాళ స్టార్ డైరెక్టర్ ప్రియదర్శన్ కుమార్తె కళ్యాణి ప్రియదర్శన్ తో ప్రేమలో ఉన్నాడని ప్రచారం సాగుతోంది. ఈ జంట కలిసి హృదయం అనే చిత్రంలో నటించారు. ఆ తర్వాత ప్రణవ్ సినిమాలు ఎక్కువగా చేయడం లేదు. తదుపరి ఆది అనే చిత్రంతో అభిమానుల ముందుకు రాబోతున్నాడు. తండ్రిలా ప్రతిభావంతుడే అయినా కానీ అతడి ఆసక్తులు వేరుగా ఉన్నాయి. ఇంతలోనే ప్రణవ్ గురించి వేడెక్కించే మరో ఆసక్తికర విషయం తెలిసింది. అతడు కళ్యాణి ప్రియదర్శన్ ని ప్రేమించడం లేదు. ఆ ఇద్దరూ అన్నా చెల్లెళ్ల తరహా. ఈ విషయాన్ని ఫిలింమేకర్ అలెప్పీ అష్రాఫ్ మాతృభూమి వెబ్ సైట్ కి చెప్పారు. లిస్సీ అనే నటి ద్వారా మరో విషయం తెలిసిందని అతడు కన్ఫామ్ చేసాడు. ప్రణవ్ ప్రస్తుతం ఓ జర్మనీ అమ్మాయితో నిండా ప్రేమలో ఉన్నాడు.. అయితే ఈ విషయాన్ని అధికారికంగా అతడే ధృవీకరించాల్సి ఉంది.

అతడు సూపర్‌స్టార్ నటవారసుడు. తలుచుకుంటే పాన్ ఇండియన్ సినిమాలు చేయగలడు. అతడి కోసం వందల కోట్లు పెట్టే నిర్మాతలు అందుబాటులో ఉన్నారు. కానీ అతడి వైఖరి పూర్తిగా భిన్నమైనది. తాను ఇండస్ట్రీని ఏలే ఒక పెద్ద సూపర్ స్టార్ కొడుకుని అనే గర్వం కానీ, లెగసీని ముందుకు నడిపించాలనే ఆశ కానీ అతడికి లేవు. ఉన్న జీవితాన్ని నచ్చినట్టు గడపాలి. అనవసర ఒత్తిళ్లకు దూరంగా మనసుకు తోచింది మాత్రమే చేయాలిపొలానికి వెళతాడు. పైరగాలి పీలుస్తాడు. మేకల్ని మేపుతాడు. నగర జీవనానికి ఒడిదుడుకులకు దూరంగా ఉంటాడు. వీలున్నంతవరకూ ఎక్కువగా ప్రయాణిస్తాడు. సంగీతాన్ని ఆస్వాధిస్తాడు. రచనలు చేయడానికి పూనుకుంటాడు.

# కేజీఎఫ్ బ్యూటీ ఈసారి గట్టిగా కొట్టాల్సిందే!

కేజీఎఫ్ మూవీతో సినీ ఇండస్ట్రీకి శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా పరిచయమైన విషయం తెలిసిందే. బీటెక్ చదివిన అమ్మడు.. కొంతకాలంపాటు జాబ్ చేసి రిజైన్ చేసింది. ఆ తర్వాత మోడల్ గా కెరీర్ స్టార్ట్ చేసి.. పలు యాడ్స్ లో అలరించిందనే చెప్పాలి. అదే సమయంలో మిస్ కర్ణాటక, మిస్ సూపర్ నేషనల్ సహా పలు టైటిల్స్ ను దక్కించుకుంది.అప్పుడే ఆమె పిక్స్ చూసిన డైరెక్టర్ ప్రశాంత్ నీల్.. ఆడిషన్స్ కు పిలిచారు. ఆ తర్వాత హీరోయిన్ గా సెలెక్ట్ చేశారు. అయితే ప్రశాంత్ నీల్, రాకింగ్ స్టార్ యష్ కాంబినేషన్ లో వచ్చిన కేజీఎఫ్ సిరీస్ చిత్రాలు ఎలాంటి హిట్ అయ్యాయో స్పెషల్ గా చెప్పనక్కర్లేదు. ఆ రెండు సినిమాల్లోనూ హీరోయిన్ గా శ్రీనిధి శెట్టినే యాక్ట్ చేసింది. రెండు సినిమాలకు గాను ఏడేళ్లపాటు కేటాయించిన శ్రీనిధి.. ఓ రేంజ్ లో పాపులారిటీ సొంతం చేసుకుంది. స్టార్ డామ్ కూడా దక్కించుకున్నా దాన్ని కాపాడుకోలేకపోయిందనే చెప్పాలి. కేజీఎఫ్ సినిమా తర్వాత విక్రమ్ చియాన్ మూవీ కోబ్రాలో ఆమె నటించగా, ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్ గా మారింది. దీంతో అమ్మడికి అవకాశాలు తగ్గిపోయాయి. రెండు ఇండస్ట్రీ హిట్స్ కొట్టినా.. ఆమె ఇంటి తలుపును ఛాన్స్ లు తట్టలేదు. ఆ తర్వాత స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ మూవీ తెలుసు కదాలో హీరోయిన్ గా సెలెక్ట్ అయింది. నీరజ కోన దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాతో టాలీవుడ్ డెబ్యూ ఇచ్చేందుకు సిద్ధమైంది అమ్మడు. ప్రస్తుతం షూటింగ్ జరుగుతుండగా,.. ఇంకా రిలీజ్ డేట్ అనౌన్స్ చేయలేదు. అయితే తెలుసు కదా కన్నా ముందే హిట్ -3 మూవీతో టాలీవుడ్ లో సందడి చేయనుంది. నేచురల్ స్టార్ నాని, శైలేష్ కొలను కాంబినేషన్ లో రూపొందుతున్న ఆ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆడియన్స్ లో ఓ రేంజ్ లో హోప్స్ ఉన్నాయి. దీంతో మూవీ హిట్ అవుతుందని అంచనా వేస్తున్నారు.





# ఆ క్యారెక్టర్లకు ఇకపై స్టార్ డైరెక్టర్ గుడ్ బై

ఎ పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటించిన 'ఖుషీ' తెలుగులో ఏ స్థాయి సంచలనం సృష్టించిందో అందరికి తెలిసిందే. పవన్‌కు స్టార్‌డమ్‌ని తెచ్చిపెట్టిన ఈ మూవీని తమిళ దర్శకుడు ఎస్.జె.సూర్య తెరకెక్కించారు. తమిళంలో విజయ్‌తో, తెలుగులో పవన్‌కల్యాణ్‌తో తెరకెక్కించి రెండు భాషల్లోనూ సంచలనం సృష్టించారు. దర్శకుడిగా ప్రత్యేకమైన గుర్తింపుని సొంతం చేసుకున్న ఎస్.జె.సూర్య 'న్యూ' సినిమాతో హీరోగా కూడా మారి సంచలనం సృష్టించారు. రిలీజ్ ప్లాన్ సెట్టయినట్లే.. హీరోగా వరుస సినిమాల్లో నటిస్తూనే దర్శకుడిగానూ సక్సెస్‌లను సొంతం చేసుకున్నారు. అయితే ఇటీవల డైరెక్షన్‌కు బ్రేక్ ఇచ్చి నటుడిగా కొనసాగుతూ వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారు. మహేష్‌బాబు నటించిన 'స్పైడర్ మూవీతో విలన్ క్యారెక్టర్లకు తెరలేపిన ఎస్.జె. సూర్య సైకో పాథ్ క్యారెక్టర్లకు, రూత్‌లెస్ కాప్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గా మారారు. ఆయన చేసిన క్యారెక్టర్ల కారణంగా చాలా వరకు సినిమాలు ప్రేక్షకులని ఎట్రాక్ట్ చేసి సక్సెస్‌లో కీలక పాత్ర పోషించాయి.అయితే ఇకపై ఎస్.జె. సూర్య విలన్ క్యారెక్టర్స్‌కు గుడ్‌బై చెప్పాలనుకుంటున్నారట. ఇండియన్ 3, లవ్ ఇన్యూరెన్స్ కంపనీ, సర్దార్ 2 వంటి క్రేజీ ప్రాజెక్ట్‌లలో విలన్‌గా నటిస్తున్న ఎస్.జె.సూర్య ఇకపై విలన్ క్యారెక్టర్లకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారట. ఇందులో భాగంగానే టాలీవుడ్ నుంచి వచ్చిన క్రేజీ ఆఫర్లని సూర్య రిజెక్ట్ చేసినరట్టుగా ఇన్ సైడ్ టాక్. త్వరలోనే మళ్లీ మెగా ఫోన్ పట్టి మరోసారి డైరెక్టర్‌గా బిజీ కావాలనుకుంటున్నాడట. ప్రస్తుతం ఎస్.జె. సూర్య 'కిల్లర్' మూవీని తెరకెక్కించే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇది ఆయన డ్రీమ్ ప్రాజెక్ట్ అని, దీన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించనున్నారని కోలీవుడ్ వర్గాల్లో వినిపిస్తోంది. సూర్య విలన్‌గా స్పైడర్, మెర్సల్, మానాడు, రాయన్, మార్క్ ఆంటోనీ, గేమ్ ఛేంజర్, రాయన్, సరిపోదా శనివారం సినిమాల్లో ఎస్.జె. సూర్య క్యాక్టర్ హైలైట్‌గా నిలవడం తెలిసిందే. ఒక విధంగా చెప్పాలంటే ఎస్.జె. సూర్య క్యారెక్టర్ కారణంగానే ఈ సినిమాలు హైలైట్ అయ్యాయి. అలా తనదైన మార్కు విలనీతో అదరగొట్టిన ఎస్.జె. సూర్య ఉన్నట్టుండి ఇలా విలన్ క్యారెక్టర్లకు గుడ్‌బై చెప్పడం ఏమీ బాగాలేదని ఆయన అభిమానులు ఫీలవుతున్నారు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**